సూర్య
ప్రతి దినపత్రిక
www.suryaa.com
ఉమ్మడి వరంగల్
హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు
ఆదివారం | 10 | నవంబర్ | 2024 | పేజీలు : 18



**శ్రీ భద్రకాళీ అమ్మ వారిని దర్శించుకున్న హైకోర్టు న్యాయమూర్తి సుజయ్ పాల్**



8 లో





# ప్రాథమిక హక్కులు విధులు తెలుసుకోవాల్సిన అవసరం
# ప్రజలకు ఉంది

స్వయం సహాయక సంఘాలు న్యాయ సేవలు అందే విధంగా కృషి చేయాలి

నిజామాబాద్, కామారెడ్డి జిల్లాలలో కమ్యూనిటీ మీడియేషన్ వ్యవస్థను ఏర్పాటు చేశాం

సుభాష్ చంద్రబోస్ కు టీం ఆఫ్ ఇండియన్ అడ్వకేట్స్ కలిసి ఉచిత న్యాయం అందించారు

భారత న్యాయ విధానం బ్రిటిష్ వారికి కూడా నచ్చింది

జస్టిస్ సుజయ్ పాల్

వరంగల్ లీగల్: నవంబర్ 9 :మేజర్ న్యూస్ (సూర్య) ప్రజలకు ప్రాథమిక హక్కులు, విధుల గురించి తెలుసుకోవాల్సిన అవసరం ఉందని రాష్ట్ర న్యాయ సేవా సంస్థ ఎగ్జిక్యూటివ్ చైర్మన్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సుజయ్ పాల్ అన్నారు. న్యాయ సేవా సంస్థ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా హన్మకొండ లోని అంబేద్కర్ భవన్‌లో శనివారం ఏర్పాటు చేసిన న్యాయ అవగాహన సదస్సుకు న్యాయమూర్తి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సుజయ్ పాల్ మాట్లాడుతూ గ్రామాల్లో నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండే స్వయం సహాయక సంఘాలు,ఆశ, అంగన్వాడి కార్యకర్తలు ప్రతి గ్రామంలో గడపగడపకు న్యాయ సేవలు అందే విధంగా అవగాహన కల్పిస్తూ కృషి చేయాలని అన్నారు. ఉచిత న్యాయ సహాయం అనేది స్వాతంత్రం రాక ముందు నుంచే ఉందని, సుభాష్ చంద్రబోస్ కు టీమ్ ఆఫ్ ఇండియన్ అడ్వకేట్స్ కలిసి ఉచిత న్యాయం అందించారని, మిగతా 2లో..

---

గిరిజన బిడ్డకు న్యాయం జరగకపోతే

## వారి ఇంటికి వస్తా

మృతుడు శ్రీను కుటుంబానికి బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుంది

మాజీ సీఎం కేసీఆర్

మృతుని కుటుంబానికి మూడు లక్షల చెక్కును ఎర్రబెల్లి సమక్షంలో అందచేసిన కేసీఆర్



2 లో



స్పోర్ట్స్ మీట్‌కు
## సర్వం సిద్ధం

మరిపెడ సోషల్ వెల్ఫేర్ గురుకులంలో స్పోర్ట్స్ మీట్

జోనల్ ఆఫీసర్ స్వరూప రాణి

ఈ నెల 11 నుండి ప్రారంభం

2 లో

## మత్స్యకారుల కోసం ముందుండి పోరాడుతా

మత్స్యకారుల పై ప్రభుత్వానికి ఇంత వివక్ష ఎందుకు ?

కెసిఆర్ కి రేవంత్ రెడ్డికి నక్కకు నాగలోకానికి ఉన్నంత తేడా ఉంది

హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి



2 లో

## పాలన చేతకాక పాపపు మాటలా!!

సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం

కాంగ్రెస్ పార్టీ పై ఘాటు వ్యాఖ్యలు చేసిన దాస్యం వినయ్ భాస్కర్

4 లో



# ప్రాథమిక హక్కులు విధులు తెలుసుకోవాల్సిన అవసరం ప్రజలకు ఉంది

మొదటి పేజీ తరువాయి..

అప్పటి నుండే ఉచిత న్యాయ సహాయానికి బీజం పడిందన్నారు. భారత న్యాయ విధానం బ్రిటిష్ వారికి కూడా నచ్చిందని, ఆనాటి నుండే భారత రాజ్యాంగంలో లిఖిత పూర్వకంగా ఉచిత న్యాయ సహాయానికి దారి తీసిందన్నారు. నిజామాబాద్, కామారెడ్డి జిల్లాలలో కమ్యూనిటీ మీడియేషన్ వ్యవస్థను ఏర్పాటు చేశామని, ఇది సమర్థవంతంగా పనిచేస్తూ ప్రజల మధ్య వివాదాలను మధ్యవర్తిత్వం ద్వారా పరిష్కారం చేస్తున్నాయన్నారు. ప్రజలకు న్యాయం అందించే ప్రక్రియను కార్యనిర్వాహకులు క్షేత్ర స్థాయిలో న్యాయ సేవాసంస్థలు అందర్నీ భాగస్వామ్యం చేసుకొని కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో న్యాయ సేవా సంస్థలు చిత్తశుద్ధితో పనిచేస్తున్నాయని సంతోషాన్ని వ్యక్తపరిచారు.పూర్వకాలంలో విడాకుల మాట చాలా తక్కువగా వినేవాళ్ళం కానీ, ప్రస్తుతం భార్యాభర్తలు విడాకులు




తీసుకోవడం సర్వసామాన్యమైందని, ఇది చాలా బాధాకరమైన విషయమని, మధ్యవర్తిత్వం ద్వారా భార్యాభర్తలకు కౌన్సిలింగ్ ఇప్పించి తిరిగి వారి వైవాహిక జీవితాన్ని కొనసాగించేలా చర్యలు చేపడుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ హనుమకొండ జిల్లాల పోర్టు పోలియో న్యాయమూర్తి హైకోర్టు జడ్జి జస్టిస్ మౌషుమి భట్టాచార్య వర్చువల్ గా హాజరయ్యారు.



అనంతరం రాష్ట్ర న్యాయ సేవా సంస్థ సభ్య కార్యదర్శి,న్యాయమూర్తి పంచాక్షరి మాట్లాడుతూ సత్వర న్యాయం సమ న్యాయమని, న్యాయ సేవాధికార సంస్థల విశిష్టతను గ్రామస్థాయిలలో కూడా విస్తృతపరచాలని తెలిపారు. న్యాయ సేవా సంస్థల స్కీముల గురించి ప్రజలకు అవగాహన కల్పించి, వారికి లబ్ధి కలిగేలా న్యాయ సేవాధికార సంస్థలు కృషి చేయాలన్నారు ఈ కార్యక్రమంలో డి.డబ్ల్యు.ఓ., శ్రీ గురు దేవా చారిటబుల్ ట్రస్ట్, కే. ఎస్.ఎం. ఫౌండేషన్ ల ద్వారా వైకల్యం కలిగిన వారికి లింబ్స్, వీల్




చైర్లు, ట్రై-సైకిల్స్, స్వయం సహాయక సంఘాలకు చెక్కులను, రెండు లాప్ టాప్ లను అందించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ ,హనుమకొండ జిల్లాల ప్రధాన న్యాయమూర్తులు, న్యాయ సేవ సంస్థల చైర్మన్లు బి.వి నిర్మల గీతాంబ, సిహెచ్ రమేష్ బాబు, నగర పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా, వరంగల్, హనుమకొండ జిల్లాల కలెక్టర్లు డా.సత్య శారదా, పి.ప్రావీణ్య, వరంగల్, హనుమకొండ జిల్లాల న్యాయ సేవాధికార సంస్థల కార్యదర్శులు ఎం.సాయికుమార్, క్షమాదేశ్ పాండే, ఇరు జిల్లాల అదనపు జిల్లా జడ్జిలు, సబ్ కోర్టు న్యాయమూర్తులు, మెజిస్ట్రేట్ లు ,వివిధ ప్రభుత్వ ఉన్నత అధికారులు, వరంగల్ హనుమకొండ జిల్లాల న్యాయవాద సంఘాల అధ్యక్షులు తీగల జీవన్ గౌడ్, యం.రమేష్ బాబు, బార్ కౌన్సిల్ మెంబర్లు బైరపాక జయకర్, సిరికొండ సంజీవరావు, దుస్స జనార్ధన్, ఉమ్మడి జిల్లాల న్యాయవాదులు, డి.డబ్ల్యు.ఓ., డిఆర్డిఏ, మెప్మా, సఖి, భరోసా, బీసీ వెల్ఫేర్, మైనారిటీ, డి.యం.హెచ్.ఓ., చైల్ ప్రొటెక్షన్ యూనిట్ తదితరులు హాజరయ్యారు.

# స్పోర్ట్స్ మీట్ కు సర్వం సిద్ధం

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, నవంబర్9,మేజర్ న్యూస్ (సూర్య): తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్స్ సొసైటీ (టీఎస్డబ్ల్యూఆర్ఈఐఎస్) 10వ జోనల్ బాలుర స్పోర్ట్స్ మీట్ 2024, మరిపెడ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాల్లో ఈ నెల 11 నుండి 14 వతేది వరకు జరగనున్నాయి. సోమవారం 11 వ తేదీన మరిపెడలో ప్రారంభంకానుంది. నాల్గు రోజులపాటు జరిగే స్పో రట్స్ మీట్కు 4వ జోన్ పరిధిలోని భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్, హన్మకొండ,వరంగల్, భూపాల పల్లి, ములుగు జిల్లాలోని 11, గురుకుల పాఠశాలలకు చెందిన 935 మంది క్రీడాకారులు, మరో 200మంది కోచ్లు, అధికారులు పోటీలకు రానున్నారు. అండర్-14, అండర్-17, అండర్-19 విభాగాల్లో జరిగే తొమ్మిది క్రీడల్లో, 11 అథ్లెటిక్స్ అంశాల్లో క్రీడాకారులు పోటీప డనున్నారు. కార్యదర్శి అలుగు వర్శిని స్పోరట్స్ కు అనుకూలంగా ఉన్న మరిపెడ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాలను ఎన్నుకు న్నారు. ఇందుకోసం జోనల్ మీట్ జరగనున్న స్థానిక మరిపెడ సాంఘీక సంక్షేమ గురుకుల ఆశ్రమ పాఠశాలలో అధికారులు ఏర్పాట్లు పూర్తిచేశారు.

### అండర్-14,17, 19 విభాగాల్లో పోటీలు

అండర్-14 విభాగంలో 5 క్రీడలు కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, చెస్, క్యార మ్, టెన్నికాయిట్, అండర్-17, 19 విభాగాల్లో ఆ ఆరు క్రీడలతోపాటు బాల్ బ్యాడ్మింటన్, హ్యాండ్ బాల్, పుట్బాల్ పోటీలు కొనసాగనున్నాయి. అథ్లెటిక్స్ కేటగిరీలో అండర్-14విభాగంలో ఎనిమిది అంశాలు 100 మీటర్లు, 200 మీటర్లు, 400 మీటర్లు, 600మీటర్ల పరుగు పందెం, షాట్పుట్, డిస్కస్త్రో, లాంగ్ జంప్, హైజంప్, అండర్-17, అండర్-19 విభాగంలో ఆ ఎనిమిది అం శాలతోపాటు 400మీటర్ల రీలే పరుగుపందెం, 800 మీటర్లు, 1500 మీటర్లు, 3వేలు లేదా 5వేల మీటర్ల పరుగు పందెం పోటీలు జరుగుతాయి.



స్పోరట్స్ మీట్ కుఏర్పాట్లు పూర్తి చేశాం : జోనల్ ఆఫీసర్ స్వరూప రాణి

10వ జోనల్ స్పోర్ట్స్మీట్2024 కోసం ఏర్పాట్లు పూర్తిచేశామని జోనల్ ఆఫీసర్ స్వరూప రాణి తెలిపారు. విద్యార్థుల్లో క్రీడా నైపుణ్యాలను పెంపొందించడానికే ఈ స్పోరట్స్ మీట్ ను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గ్రౌండ్, క్రీడాకారుల వసతి, సదుపాయాల కల్పన తదితర ఏర్పాట్లను ఆమె పరిశీలించారు. స్పోరట్స్ మీట్ లో సౌకర్యాల కోసం 17 కమిటీలను ఏర్పాటు చేశామన్నారు. సొసైటీ ఉన్నతాధికారులు స్పోర్ట్స్మీట్కు రానున్నట్లు తెలిపారు. జోనల్ స్పోరస్ట్ మీట్లో ప్రతిభ చూపే క్రీడాకారులు తదుపరి టోర్నీలకు ఎంపికవుతారు. అలాగే స్పోరట్స్ మీట్ ప్రారంభానికి డిప్యూటీ సీఎం మల్లు బట్టి విక్ర మార్క,ప్రభుత్వ విప్,డోర్నకల్ ఎమ్మెల్యే రాంచంద్రు నాయక్,ఎంపీ బలరాం నాయక్,జిల్లా కలెక్టర్ ,జిల్లా ఎస్పీ ,స్థానిక అధికారులు, ప్రజా ప్రతినిధులు హాజరౌతారని తెలిపారు.క్రీడాకారులను ప్రోత్స హిం చేందుకు స్థానికులు స్పోరస్ట్ మీట్కు హాజరుకావాలన్నారు.ఆమె వెంట ప్రిన్సిపాల్ దయాకర్,వైస్ ప్రిన్సిపాల్ వి.శ్రీనివాస్ రావు,పీడీ రవి కుమార్,వెంకటేశ్వర్లు,మీడియా కో ఆర్డినేటర్ నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన బిడ్డకు న్యాయం జరగకపోతే వారి ఇంటికి వస్తా

పాలకుర్తి, నవంబర్ 09, సూర్య న్యూస్: గిరిజన బిడ్డకు న్యాయం జరగక పోతే త్వరలో వారి ఇంటికి వస్తానని కేసీఆర్ తెలిపారు. శనివారం మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సమక్షంలో మృతుని కుటుంబ సభ్యులకు 3 లక్షల చెక్కును ఎర్రవెల్లి ఫామ్ హౌస్ కేసీఆర్ అందించారు. ఈ సందర్భంగా కేసీఆర్ మాట్లాడుతూ ప్రభుత్వ హత్య అని తెలిసినా , మృతుడు గిరిజన బిడ్డ శ్రీనివాస్ పోలీస్ స్టేషన్ సాక్షిగా పెట్రోల్ పోసుకొని ఆత్మహత్య చేసుకొని మరణ వాం గ్మూలం ఇచ్చిన పట్టించుకోలేదన్నారు. ప్రభుత్వాన్ని నిల దీస్తూ వారి కుటుంబానికి న్యాయం జరిగేలా తాము అండగా ఉంటామని, గిరిజన బిడ్డ కు న్యాయం జరగకపోతే త్వరలోనే వారి ఇంటికి వస్తానని కేసీఆర్ హామి ఇచ్చారు. కార్యక్రమంలో మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, మృతుని కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



# మత్స్యకారుల కోసం ముందుండి పోరాడుతా

కమలాపూర్ నవంబర్ 09 మేజర్ న్యూస్ సూర్య : గత ప్రభుత్వంతో పోల్చుకుంటే సగం కూడా కాంగ్రెస్ ప్రభుత్వం చేప పిల్లల పంపిణీ చేయలేదని రేవంత్ రెడ్డి ప్రభుత్వం మత్స్యకారులకు పంపిణీ చేయాల్సిన చేపల విషయంలో పూర్తిగా వివక్ష చూపిస్తుందని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఆరోపించారు. శనివారం కమలాపూర్ మండలంలో చేప పిల్లల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హుజురాబాద్ నియోజకవర్గం లో 283 చెరువులు ఉన్నాయని అన్నారు. గతంలో కమలాపూర్ లో 16 లక్షల చేప పిల్లలు పంపిణీ చేస్తే ఈసారి కేవలం ఎనిమిది లక్షల చేప పిల్లలు మాత్రమే చేశారని అన్నారు. గత సంవత్సరంలో జూలై, సెప్టెంబర్ లో మూడు లక్షల 30 వేల చేప పిల్లలు పంపిణీ చేస్తే ఈసారి కేవలం 1,65 వేల చేప పిల్లలు మాత్రమే చేశారని అన్నారు. కెసిఆర్ హయాంలో 84 కోట్లు ఖర్చుపెట్టి 85 కోట్ల చేప పిల్లలు పంపిణీ చేశామని అదేవిధంగా 26 కోట్లు ఖర్చు చేసి పదికోట్ల రొయ్య పిల్లలు కూడా పంపిణీ చేశామన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు కేవలం 3900 చెరువులు మాత్రమే ఉంటే మిషన్ కాకతీయ పేరుతో 26 వేల చెరువులను పునరుద్ధరించిన ఘనత కేసిఆర్ కే దక్కుతుందన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం 16 కోట్ల వ్యయంతో 17 కోట్ల చేప పిల్లల పంపిణీ మాత్రమే చేశారని అన్నారు. కెసిఆర్ 110 కోట్లు ముదిరాజుల కోసం ఖర్చు చేస్తే కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం 16 కోట్లు మాత్రమే ఖర్చు చేశారని, కెసిఆర్ కి రేవంత్ రెడ్డికి నక్కకు నాగలోకానికి ఉన్నంత తేడా ఉందని ఎద్దేవా చేశారు. కెసిఆర్ ప్రభుత్వం ఉన్నప్పుడు ముదిరాజుల కోసం ఏడేళ్ల లో 550 కోట్లు ఖర్చు చేసి 524 కోట్ల చేప పిల్లలను చేసి వారిని ఆదుకున్నారన్నారు. జూన్ లో పంపిణీ చేయాల్సిన చేప పిల్లలను ఇప్పటివరకు పంపిణీ చేయకపోవడంతో మత్స్యకారుల కుటుంబాలు ఆందోళనకు గురవుతున్నాయని అన్నారు.తెలంగాణ మత్స్య సంపద విలువ 2014-15లో 2,60,010 టన్నులు కాగా, 2023-24లో 4,39,513 టన్నులు పెరిగిందని, మత్స్యకారుల ఆదాయం నాడు రూ. 2,431 కోట్లు కాగా, 2023-24 నాటికి రూ. 6,514 కోట్లు పెంచిన ఘనత కూడా కేసీఆర్ దేనని కొనియాడారు. బిఆర్ఎస్ ప్రభుత్వం 26,357 నీటి వనరుల్లో రూ.84.13 కోట్లతో 85.60 కోట్ల చేప పిల్లలను, రూ.25.99 కోట్లతో 10 కోట్ల రొయ్య పిల్లలను విడుదల చేసిందని అన్నారు. కెసిఆర్ ప్రభుత్వం ప్రతియేటా మే నెలలో టెండర్ల ప్రక్రియ ప్రారంభించి జూలై లేదా ఆగస్టులో పంపిణీని ప్రారంభించేదని ఇప్పుడు ఎందుకు ఆలస్యం జరుగుతుందో సిఎం రేవంత్ రెడ్డి మత్స్యకారులకు సమాధానం చెప్పాలన్నారు. ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీస్తే దాడులకు పాల్పడతామంటూ బెదిరించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ప్రభుత్వం ఎన్ని అడ్డంకులు సృష్టించిన బిఆర్ఎస్ పార్టీ ఎప్పుడు తెలంగాణ ప్రజల కోసమే పోరాడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మాజీ ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## వరిధాన్యం కొనుగోలు సెంటర్లు ప్రారంభం

### డిసిఎంఎస్ చైర్మన్ రామస్వామి నాయక్



ఖానాపూరం నవంబర్ 09,సూర్య మేజర్ న్యూస్ : ఖానాపూరం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఖానాపురం ఆధ్వర్యంలో 4 వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఐయిన పెల్లి మనుబోతుల గడ్డ బండమీది మామిడి తండా అశోక్ నగర్ సెంటర్లను ప్రారంభించిన ఉమ్మడి వరంగల్ జిల్లా డీసీఎంస్ చైర్మన్ గుగులోతు రామస్వామి నాయక్.ఈ కార్యక్రమంలో సీఈఓ ఆంజనేయులు డైరెక్టర్లు వేములపల్లి సునీత, ఆబోతు అశోక్ ,జాడీ అచ్యుతం ,అన్నంనేని రవీందర్ రావు, అన్ని గ్రామాల మాజీ సర్పంచులు మాజీ ఎంపిటిసిలు రైతులు ,ఆమాలి సంఘ సభ్యులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గాడుదల కొమిరెల్లిని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్



నర్సింహులపేట నవంబర్ 9 సూర్య మేజర్ న్యూస్. గాడుదుల కొమిరెల్లిని పరామర్శించిన డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్. శనివారం మండలంలోని పెద్దనాగరం గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు గాడుదుల కోమిరెల్లి గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్నారు వారిని ఈరోజు పెద్ద నాగారం గ్రామంలో వారి స్వగృహంలో పరామర్శించిన డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే డి ఎస్ రెడ్యానాయక్. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు వీరస్వామి, యూత్ అధ్యక్షులు కృష్ణ, లింగమల్లు, గంద్ర రాములు,కొమ్ముమదు, కొమ్ము వీరభద్రం,గుజు వెంకన్న, రవి, వంశీ, లింగ్యానాయక్, ఉపేందర్, రవి తదితరులు పాల్గొన్నారు.

## గణపురం పోలీస్ స్టేషన్ కు 15 సీసీ కెమెరాల వితరణ



గణపురం నవంబర్ 09 మేజర్ న్యూస్ సూర్య:గణపురం పోలీస్ స్టేషన్ కు కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ ఆలయ ధర్మకర్త గణపురం వాస్తవ్యులు వ్యాపార రీత్యా హైదరాబాద్ లో ఉంటున్న అట్లూరి పావన రాజ్యలక్ష్మి, వెంకటలక్ష్మినరసింహారావు దంపతులు రూ.40 వేల తో సీసీ కెమెరాలను స్థానిక ఎస్ఐ రేఖ అశోక్ కు అందజేశారు. అదేవిధంగా కోట గుళ్ళు ఆలయం కోసం రూ.8 వేల తో మూడు సీసీ కెమెరాలను ఆలయ కమిటీకి అందజేశారు. గణపురం గ్రామానికి 18 సీసీ కెమెరాలను అందజేసిన పావన రాజ్యలక్ష్మి, వెంకటలక్ష్మి నరసింహారావు దంపతులకు గ్రామస్థుల ప్రక్షాళన కోటగుళ్ల పరిరక్షణ కమిటీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపింది.



## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందించిన కాంగ్రెస్ నాయకులు

చెన్నారావుపేట నవంబర్ 9 (సూర్య మేజర్ న్యూస్): సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను బాధిత కుటుంబాలకు కాంగ్రెస్ నాయకులు శనివారం పంపిణీ చేశారు. మండలంలోని అక్కల్ చెడ గ్రామానికి చెందిన ఈర్ల వనిత, బాదావత్ తిరుపతి లు అనారోగ్యానికి గురై ప్రైవేటు ఆస్పత్రుల్లో ఇటీవల చికిత్స పొందారు. బాధిత కుటుంబాలకు నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సహకారంతో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు రూ.28 వేలు మంజూరయ్యాయి. ఆ చెక్కులను గ్రామ కాంగ్రెస్ నాయకులు బాధిత కుటుంబాలకు అందించారు.ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు పులిశేరు రాజేందర్, మాజీ సర్పంచ్ తూటి పావనిరమేష్, గ్రామ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు బోనగిరి స్వామి, లావుడ్య వెంకన్న, నాయకులు బోనగిరి సారయ్య, బాదావత్ వీరు, బాదావత్ పెద్ద వీరు నాయక్, భూక్య సురేష్, పెద్దమ్మల రాజేందర్, ముత్యం భద్రయ్య, ఇస్లావత్ వీరు నాయక్, ఇస్లావత్ స్వామి, ఈర్ల శ్రీను, ఒంటరి రాజు, రాంచంద్రు, కరెడ్ల శివ, కొమురయ్య, సేవియ, గోడిశాల రాజు, ఈర్ల వీరన్న, నాయిని రమేష్, శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి జిఎంను మర్యాదపూర్వకంగా కలిసిన కొండంపల్లి గ్రామస్థులు



గణపురం (రూరల్) నవంబర్ 09 మేజర్ న్యూస్ సూర్య: భూపాలపల్లి సింగరేణి జిఎం గా బాధ్యతలు చేపట్టిన ఏనుగు రాజేశ్వర్ రెడ్డి ని శనివారం కొండపల్లి గ్రామస్థులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలు పూలమాలలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో కొండంపల్లి గ్రామ భూనిర్వాసితులు మోతే కరుణాకర్ రెడ్డి సుంకరి సుధాకర్ రెడ్డి ఐలోని రామచంద్రారెడ్డి కొండం బాల రాజేంద్రప్రసాద్ రెడ్డి మాదాడి నారాయణరెడ్డి చిత్తారి దేవేందర్ గోలి దేవేందర్ రెడ్డి సుంకరి చంద్రారెడ్డి చిత్తారి నాగరాజు దాసరి మల్లయ్య సుంకర సతీష్ రెడ్డి సులుగూరి రమణారెడ్డి సుంకరి మాధవరెడ్డి చిత్తారి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## శాయంపేట లో ఉచిత కంటి పరీక్షా శిబిరం




శాయంపేట, నవంబర్ 9,( సూర్య న్యూస్) : మండలంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో యూత్ అధ్యక్షుడు తీన్మార్ జై ఆధ్వర్యంలో లయన్ విజన్ సెంటర్ వారు ఉచిత కంటి పరీక్షా శిబిరాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ జనరల్ సెక్రెటరీ ఆప్తాలమిక్ గుంటోజు వెంకన్న మాట్లాడుతూ సర్వేంద్రియం నైనం ప్రధానం అని, ప్రతి ఒక్కరూ తమ నేత్రాలను కాపాడుకోవాలని అన్నారు. ఈ శిబిరంలో 200 కు పైగా కు పైగాకంటి పరీక్షలు నిర్వహించడం జరిగిందన్నారు. కంటి పరీక్షలలో ఆపరేషన్ అవసరమున్న వారికి సూచనలు చేశామని ఉన్నారు. కంటి అద్దం అవసరం ఉన్నవారికి ఉచిత కళ్ళద్దాలను పంపిణీ చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## కల్లుగీత కార్మిక సంఘం 67వ వార్షికోత్సవ వాల్ పోస్టర్ ఆవిష్కరణ

### కల్లుగీత కార్మిక సంఘం మండల అధ్యక్షులు డోనికని రామన్న గౌడ్, సొసైటీ అధ్యక్షులు గాడి పెల్లి రవి



నర్సింహులపేట నవంబర్ 9 సూర్య మేజర్ న్యూస్. కల్లుగీత కార్మిక సంఘం 67వ వార్షికోత్సవ వాల్ పోస్టర్ ఆవిష్కరణ. శనివారం మండల కేంద్రంలోని కల్లుగీత కార్మిక సంఘం 67వ వార్షికోత్సవ వాల్ పోస్టర్ మండల అధ్యక్షులు డోనికని రామన్న గౌడ్, సొసైటీ అధ్యక్షులు గాడి పెల్లి రవి ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోని 1957లో కల్లుగీత కార్మిక సంఘం ఏర్పాటు చేశారని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక తెలంగాణలోను కల్లుగీత కార్మిక సంఘం ఏర్పాటు 10 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా శిరోలు మండలం చింతపల్లి హైవే రోడ్డున ఉన్న జిహెచ్ గార్డెన్లో ఈ నెల 29న ఉదయం 11 గంటలకు తెలంగాణలో పదేళ్ల పయానం సందర్భంగా ఘనంగా వార్షికోత్సవా లు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. మహబూబబాద్ జిల్లాలోని అన్ని గ్రామాల కల్లుగీత కార్మిక సంఘం సభ్యులు, సొసైటీ అధ్యక్షులు అధిక సంఖ్యలో పాల్గొనాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిర్ర సతీష్, గండి ప్రభాకర్,పురుషోత్తం, సోమయ్య, వెంకన్న, యాకయ్య,శ్యామసుందర్, సత్యనారాయణ, రవి,రమేష్, వెంకన్న వివిధ గ్రామాల గౌడ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## లింగాపురం గ్రామంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



చెన్నారావుపేట నవంబర్ 9 (సూర్య మేజర్ న్యూస్): లింగాపురం గ్రామంలో ముఖ్యమంత్రి సహాయనిధి నుండి మంజూరైన రూ. 82 వేల చెక్కులను చెన్నారావుపేట మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్, లింగాపురం తాజా మాజీ సర్పంచ్ తప్పెట రమేష్ శనివారం పంపిణీ చేశారు. నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి ఆదేశాలతో లింగాపురం గ్రామంలో బాధిత కుటుంబాలకు మంజూరైన చెక్కులను అందజేశారు. పోతు రాంబాబుకు 23వేలు, లావుడ్య లక్ష్మికి రూ. 22 వేల 500, అజ్మీర లక్ష్మికి 22వేలు, నరిగె శ్రీనివాస్ కు రూ. 14 వేల 500ల చెక్కులను అందించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు మచ్చిక కుమారస్వామి, నాయకులు వెనకతల ఇంద్రయ్య, ఓరంగంటి కమలాకర్, పోతు శ్రీనివాస్, రాయరాకుల కనకయ్య, మూటిక లక్ష్మయ్య, పోతు శంకరయ్య, రాజమౌళి, కొత్తగట్టు రాజయ్య, అజ్మీర భద్రు, లావుడియా రాజు, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర యువజన నాయకులు రేవూరి రణధీర్ రెడ్డి



ఆత్మకూరు, నవంబర్ 9,(సూర్య న్యూస్) : ఆత్మకూరు మండలంలోని పెంచికల్ పేట గ్రామంలో కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి మందపెల్లి ప్రసాద్ తండ్రి మందపెల్లి రాజమల్లు ఇటీవల మృతి చెందగా విషయం తెలుసుకున్న రాష్ట్ర యువజన నాయకులు రేవూరి రణధీర్ రెడ్డి మృతుడు రాజమల్లు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి, మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు.ఈ సందర్భంగా రణధీర్ రెడ్డి మాట్లాడుతూ మృతుని కుటుంబానికి తన వంతు సహాయంగా ఉంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ నాయకులు రేవూరి రణధీర్ రెడ్డి వెంట స్థానిక కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు లింగయ్య,కాంగ్రెస్ మండల పార్టీ ఉపాధ్యక్షులు కుండే కృష్ణంరాజు, వెన్నపురెడ్డి నాగరాజు, మండల పార్టీ యూత్ కార్యదర్శి మంగరాజు, అసెంబ్లీ యూత్ కార్యదర్శి కొమ్ముల శ్రావణ్, మందపెల్లి సుధాకర్,ముదిగిరి లింగయ్య, ఉప్పునూతల శ్రీనివాస్,యూత్ నాయకులు గోవింద్ అఖిల్,దురిశెట్టి శ్రవణ్, మంగ నితిన్, కొలగాని రాజు, గ్రామ కాంగ్రెస్ నాయకులు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.





## ఏ ఒక్క కుటుంబం కూడా మిస్ కాకుండా

# సర్వేను పకడ్బందీగా నిర్వహించాలి

### సమగ్ర కుటుంబ సర్వేకు ప్రజలు సహకరించాలి

### జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్



ములుగు, సూర్యప్రతినిధి నవంబర్ 9 (మేజర్ న్యూస్): ఏ ఒక్క కుటుంబం కూడా మిస్ కాకుండా సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని, సర్వే కై ఇండ్లకు వచ్చే ఎనుమరేటర్లకు ప్రజలు సహకరించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. తెలిపారు. శనివారం నుండి జిల్లా వ్యాప్తంగా సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ప్రారంభమైన నేపథ్యంలో నేడు శనివారం జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ జిల్లా కేంద్రం లోనీ శ్రీనివాస కాలనీ వార్డు నెంబర్.1 లో, ఎస్సీ కాలనీ, ఎక్సైజ్ కార్యాలయం వెనుక వీధిలో పర్యటించి సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వే ను పర్యవేక్షించారు. మొదటి రోజు వివరాల సేకరణలో ఏమైనా ఇబ్బందులు కలుగుతున్నాయా అని ఎనుమరేటర్లను అడిగి తెలుసుకుని ఇబ్బందులు ఉంటే సూపర్వైజర్లకు, ప్రత్యేక అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సర్వేలో భాగంగా ఈనెల 8వ తేదీ వరకు ఇంటింటికి స్టిక్కరింగ్ వేయడం పూర్తి చేశామని ఈరోజు నుండి ప్రభుత్వం నిర్దేశించిన ఫారం లో సామాజిక, ఆర్థిక, విద్య, ఉద్యోగ, ఉపాధి, రాజకీయ, కుల వివరాలను ప్రతి కుటుంబం నుంచి సేకరించి నమోదు చేయడం జరుగుతుందని అన్నారు. మొదటి రోజు కాబట్టి ఎనుమరేటర్లు ఎలాంటి పొరపాట్లు చేయకుండా జాగ్రత్తగా వివరాలను పొందు పరచాలని అన్నారు. దాదాపు 57 కు పైగా అంశాల వివరాలను నమోదు చేయవలసి ఉన్నందున ఎనుమరేటర్ కు ఒక సహాయకులను నియమించుకుంటే బాగుంటదని సూచించారు. ప్రతి ఒక్క బ్లాకు కు ఒక ప్రత్యేక ఎనుమరేటర్ ఉండేలా జాగ్రత్తగా తీసుకోవాలని అన్నారు. అన్ని స్థాయిల స్పెషల్ ఆఫీసర్లు క్షేత్రస్థాయిలో తిరుగుతూ సర్వేలో ఏమైనా సమస్య ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని అన్నారు. ఈ సర్వే వలన ప్రభుత్వ పథకాలను మరింత సమర్థవంతంగా రూపొందించడానికి అవకాశం మెరుగవుతుందని, ప్రతి ఒక్కరూ ఆధార్ కార్డు, రేషన్ కార్డు, పట్టాదారు పాస్ పుస్తకం తదితర వివరాలను తమ వద్ద ఉంచుకొని సర్వే కోసం వచ్చే ఎనుమరేటర్లకు అందించి వివరాలను నమోదు చేయించుకోవాలని ఈ సందర్భంగా ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కలెక్టర్ వెంట ములుగు తహసిల్దార్ విజయ భాస్కర్, తదితరులు ఉన్నారు.

---

## పాలన చేతకాక పాపపు మాటలా!!



హన్మకొండ ప్రతినిధి, నవంబర్ 09, మేజర్ న్యూస్ సూర్య: మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పై కాంగ్రెస్ నాయకుల దిగజారిన మాటలను ఖండిస్తూ మాజీ చీఫ్ విప్, హన్మకొండ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ నిరసన కార్యక్రమాలు చేపట్టారు. శనివారం సాయంత్రం కాళోజీ సెంటర్ వద్ద బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా, వరంగల్ పశ్చిమ నియోజకవర్గ పరిధిలో నిరసన కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహించారు. నిరసన కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మను దహనం చేశారు.అనంతరం మాజీ కుడా చైర్మన్లు మర్రి యాదవ రెడ్డి, సుందర్ రాజ్ యాదవ్ లతో కలిసి మీడియాతో మాట్లాడారు...ఇచ్చిన గ్యారంటీలు అమలు చేయలేక డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని మండిపడ్డారు. తెలంగాణకు బ్రాండ్ ఇమేజ్ బీఆర్ఎస్ తెస్తే బ్యాడ్ ఇమేజ్ను కాంగ్రెస్ తీసుకొస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ వాళ్లు చేసే అన్యాయాలను,ఇచ్చిన హామీలను అడుగుతుంటే అక్కసుతో కేసుల పాలు చేయాలని చూస్తున్నారని ధ్వజమెత్తారు. కేసీఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని సాకారం చేసిన మహనీయుడని ఆయనపై అనుచిత వ్యాఖ్యలు చేయడం ఆకాశం పై ఉమ్ము వేయడమేనని అన్నారు. మూసీ ప్రక్షాళనకు వ్యతిరేకం కాదు పేదల ఇండ్ల కూల్చివేతలకు మాత్రమే వ్యతిరేకం అని తెలిపారు.మూసి మురికి అంతా కాంగ్రెస్ నాయకుల నోట్లోనే ఉందని, రాష్ట్రం సాధించిన నేతపై కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతున్న తీరును ప్రజాస్వామ్యవాదులు తప్పుపడుతున్నారని అన్నారు. ప్రజల పక్షాన పోరాటం చేస్తుంటే ప్రజల నుంచి వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేకనే వ్యక్తగతంగా విమర్శలు చేస్తున్నారని, కుటుంబాలను, కుటుంబసభ్యులను వేధిస్తున్నారని మండిపడ్డారు .రైతులకు రైతుబంధు లేదు,పూర్తి స్థాయిలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం కాలేదన్నారు. 75 ఏండ్లలో దాదాపు 50 ఏండ్లు పాలించింది కాంగ్రెసే అయితే మరి మూసి కలుషితం కావడానికి కారణం కూడా కాంగ్రెస్ పార్టీదేనని అన్నారు. మురిగు నీటిని శుద్ధి చేయడంతో పాటు కాంగ్రెస్ నాయకుల నోళ్లలో ఉన్న మురికిని శుద్ధి చేయాలని ఘాటుగా స్పందించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

---

## సర్వే ప్రక్రియలో ప్రజల పట్ల

# ఎన్యూమరేటర్లు బాధ్యతగా వ్యవహరించాలి

**మంత్రులు ఎమ్మెల్యేలు సర్వేలో**

**భాగస్వాములు అయ్యేలా ఆహ్వానించాలి**

**కలెక్టర్లు ఎన్యూమరేటర్లతో నిరంతర పర్యవేక్షణ చేయాలి**

**ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క**

**మహోన్నత కార్యక్రమంలో భాగస్వాములు అవుతున్నారని జిల్లా కలెక్టర్లును, ఎన్యూమరేటర్లు ను అభినందించిన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క**



హనుమకొండ, నవంబర్ 09, మేజర్ న్యూస్: సర్వే ప్రక్రియ లో ప్రజల పట్ల ఎన్యూమరేటర్లు బాధ్యతగా వ్యవహరించాలని, మంత్రులు ఎమ్మెల్యేలు సర్వేలో భాగస్వాములు అయ్యేలా ఆహ్వానించాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. శనివారం నుంచి ఇంటింటి సర్వే ప్రారంభమవుతున్న నేపథ్యంలో ప్రజలకు అనేక సందేహాలు వస్తుంటాయని నివృత్తి చేస్తూ ముందుకు సాగాలని సూచించారు. ఎలాంటి సందేహాలున్నా ఎన్యూమరేటర్లు కలెక్టర్లు దృష్టికి తేవాలని పేర్కొన్నారు. సర్వేపై ప్రజలతో మమేకం అయితే సందేహాలు ఏమిటో తెలుస్తామని తక్షణమే నివృత్తి చేయడానికి చర్యలు చేపట్టాలని తెలిపారు. ప్రజలు ఎలాంటి అపోహలు పడకుండా ఎన్యూమరేటర్లు కు సమాచారం ఇవ్వాలని సూచించారు. సర్వే ప్రక్రియలో ప్రజల పట్ల ఎన్యూమరేటర్లు భాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. మంత్రులు, ఎమ్మెల్యేలు సర్వేలో భాగస్వాములు అయ్యేలా ఆహ్వానించాలని తెలిపారు. సమగ్ర కుటుంబ సర్వే చాలా మంచి



కార్యక్రమమని ప్రజల సమగ్ర సమాచారం సేకరణ వల్ల అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అందించి వారి ఆర్థికాభివృద్ధికి కృషి చేయడానికి దోహదపడతాయని తెలిపారు. హౌస్ లిస్టింగ్ సర్వే దిగ్విజయంగా నిర్వహించారని, అదే ఉత్సాహంతో సర్వే ఆసాంతం పూర్తి అయ్యే వరకు పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు. సర్వే ప్రక్రియలో ప్రభుత్వ మార్గదర్శకాలను పాటిస్తూ ఎలాంటి ఇబ్బంది లేకుండా ముందుకు తీసుక వెళుతున్నారని భాగస్వామ్యం అయిన కలెక్టర్లను, ఎన్యూమరేటర్లు ను, ప్రణాళికా శాఖ అధికారులను డిప్యూటీ సీఎం అభినందించారు. ఎన్యూమరేటర్లకు సర్వే పై శిక్షణ కార్యక్రమాలు నిర్వహించామని, హౌస్ లిస్ట్ కూడా విజయవంతంగా పూర్తి చేశారని అభినందించారు. ఇదే రీతిలో కుటుంబ సర్వేను విజయవంతంగా నిర్వహించాలని కోరారు. మనదేశంలో జరిగే అతిపెద్ద కార్యక్రమని, సిబ్బంది నిబద్ధత, అంకితభావంతో సర్వే విజయవంతం చేయాలని అన్నారు. యావత్తు దేశం మన రాష్ట్రం చేపడుతున్న సర్వేను గమనిస్తుందని నిబద్ధతతో పూర్తి చేసి ఆదర్శంగా నిలవాలని వివరించారు. ఈ దేశంలో ప్రగతిశీల భావాలను, కార్యక్రమాలను వ్యాప్తి చేయడానికి ఈ సర్వే ఉపయోగ పడుతుందని తెలిపారు. జిల్లా కలెక్టర్లు, ప్రణాళిక శాఖ ముఖ్య కార్యదర్శి, ఇతర ఉన్నతాధికారులు దృష్టికి తీసుక రావాలని, వచ్చిన సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరించాలని తెలిపారు. సర్వే సమాచారం గ్రామ స్థాయిలోని చిట్ట చివరి ఇంటికి చేరే విధంగా విస్తృతంగా ప్రచారం నిర్వహించాలని తెలిపారు. గ్రామాలు, పట్టణాల ప్రధాన కూడళ్ళలో హోర్డింగ్స్ ఏర్పాటు చేయాలని సూచించారు. కలెక్టర్లతో పాటు అన్ని స్థాయిలలోని అధికారులు సర్వే ప్రక్రియ ను పరిశీలిస్తూ సిబ్బందికి తగు, సలహాలు సూచనలు ఇవ్వాలని, ప్రధానంగా పట్టణాలపై దృష్టి పెట్టాలని కోరారు. కార్యక్రమంలో చీఫ్ సెక్రటరీ శాంతి కుమారి, ప్రణాళిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా ఉన్నతాధికారులు, పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య, అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, జిడబ్ల్యుఎంసి కమిషనర్ అశ్విని తానాజీ వాకడే ,జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# కలెక్టర్లు ఎన్యూమరేటర్లలతో నిరంతర పర్యవేక్షణ చేయాలి

**కార్యక్రమానికి రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలను ఆహ్వానించాలి**

**సర్వే ప్రక్రియను యావత్తు దేశం మొత్తం**

**తెలంగాణను గమనిస్తున్నది**

**జిల్లా కలెక్టర్లును,ఎన్యూమరేటర్లు ను అభినందించిన**


**ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క**

**వీడియో కాన్ఫెరెన్స్‌కు ఐడిఓసి కార్యాలయం నుండి పాల్గొన్న**

**జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, నవంబర్9,మేజర్ న్యూస్(సూర్య): హౌస్ లిస్టింగ్ పూర్తిచేసుకుని నేటి నుంచి ఇంటింటి సర్వే ప్రారంభమవుతున్న నేపథ్యంలో కలెక్టర్లు ఎన్యూమరేటర్లు పకడ్బందీగా నమోదులు చేయాలని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మల్లు తెలిపారు.శనివారం నుండి ప్రారంభమైన సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి,రాజకీయ మరియు కుల సమగ్ర సర్వే ఇంటింటి కుటుంబ సర్వేపై సీఎస్ శాంతికుమారి, ప్రధాన కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియాలతో కలిసి జిల్లా కలెక్టర్లుతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ శనివారం నుంచి ఇంటింటి సర్వే ప్రారంభమవుతున్న నేపథ్యంలో ప్రజలకు అనేక సందేహాలు వస్తుంటాయని నివృత్తి చేస్తూ ముందుకు సాగాలని సూచించారు. ఎలాంటి సందేహాలున్నా ఎన్యూమరేటర్లు కలెక్టర్లు దృష్టికి తేవాలని పేర్కొన్నారు. సర్వేపై ప్రజలతో మమేకం అయితే సందేహాలు ఏమిటో తెలుస్తామని తక్షణమే నివృత్తి చేయడానికి చర్యలు చేపట్టాలని తెలిపారు. ప్రజలు ఎలాంటి అపోహాలు పడకుండా ఎన్యూమరేటర్లు కు సమాచారం ఇవ్వాలని సూచించారు. సర్వే ప్రక్రియలో ప్రజల పట్ల ఎన్యూమరేటర్లు భాద్యతగా వ్యవహరించాలని సూచించారు. మంత్రులు, ఎమ్మెల్యేలు సర్వేలో భాగస్వాములు అయ్యేల ఆహ్వానించాలని తెలిపారు. సమగ్ర కుటుంబ సర్వే చాలా మంచి కార్యక్రమమని ప్రజల సమగ్ర సమాచారం సేకరణ వల్ల అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అందించి వారి ఆర్థికాభివృద్ధికి కృషి చేయడానికి దోహ దపడతాయని తెలిపారు. హౌస్ లిస్టింగ్ సర్వే దిగ్విజయంగా నిర్వహించారని, అదే ఉత్సాహంతో సర్వే ఆసాంతం పూర్తి అయ్యే వరకు పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు. సర్వే ప్రక్రియలో ప్రభుత్వ మార్గదర్శకాలను పాటిస్తూ ఎలాంటి ఇబ్బంది లేకుండా ముందుకు తీసుకెళుతున్నారని భాగస్వా మ్యం అయిన కలెక్టర్లను, ఎన్యూమరేటర్లు ను, ప్రణాళికా శాఖ అధికారులను డిప్యూటీ సీఎం అభినందించారు. ఎన్యూమరేటర్లకు సర్వే పై. శిక్షణ కార్యక్రమాలు నిర్వహించామని, హౌస్ లిస్ట్ కూడా విజయవంతంగా పూర్తి చేశారని అభినందించారు. ఇదే రీతిలో కుటుంబ సర్వేను విజయవంతంగా నిర్వహించాలని కోరారు. మనదేశంలో జరిగే అతిపెద్ద కార్యక్రమని, సిబ్బంది నిబద్ధత, అంకితభావంతో సర్వే విజయవంతం చేయాలని అన్నారు. యావత్తు దేశం మన రాష్ట్రం చేపడుతున్న సర్వేను గమనిస్తుందని నిబద్ధతతో పూర్తి చేసి ఆదర్శంగా నిలవాలని వివరించారు. సర్వే సమాచారం గ్రామస్థాయిలోని చిట్ట చివరి ఇంటికి చేరే విధంగా విస్తృతంగా ప్రచారం నిర్వహించాలని, గ్రామాలు, పట్టణాల ప్రధాన కూడళ్ళలో హోర్డింగ్స్ ఏర్పాటు చేయాలని సూచించారు. కలెక్టర్లతో పాటు అన్ని స్థాయిలలోని అధికారులు సర్వే ప్రక్రియ ను పరిశీలిస్తూ సిబ్బందికి తగు, సలహాలు సూచనలు ఇవ్వాలని, ప్రధానంగా పట్టణాలపై దృష్టి పెట్టాలని కోరారు.ఈ వీడియో కాన్ఫరెన్స్లో చీఫ్ సెక్రటరీ శాంతి కుమారి, ప్రణాళిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా





ఇతరతర ఉన్నతాధికారులు, తదితరులు పాల్గొన్నారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ సిపిఓ, జడ్పీ సీఈవో డీఈఓ, సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సర్వే కొరకు జారీ చేసిన బుక్ లెట్ లోనీ అంశాలు ఎలాంటి అనుమానాలు, సందేహాలకు తావు లేకుండా ప్రజల నుండి ఖచ్చితమైన సమాచారం సేకరణతో నమోదులు చేయాలని సూచించారు. సర్వే ప్రక్రియను సూపర్ వైజర్లు, మండల ప్రత్యేక అధికారులు పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సర్వే ప్రక్రియను నిబద్ధతతో నిష్పక్షపాతంగా ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా నిర్వహించాలని అన్నారు. ప్రజలు సర్వే సిబ్బందికి సహకరించి సమగ్ర సమాచారం ఇవ్వాలని సూచించారు. సర్వే కు నియమించిన ఎన్యూమరేటర్లు ఉపాధ్యాయులు, అంగన్ వాడి, కార్యదర్శులు, డిఆర్డీఓ సిబ్బంది మాత్రమే ఇంటింటికి వస్తారని, ఇతరులు వస్తే సమాచారం ఇవ్వొద్దని ప్రజలకు సూచించారు. సర్వేపై ప్రజలకు తప్పుడు సమాచారం ఇస్తే చర్యలు తప్పవని కలెక్టర్ తెలిపారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో, సిపిఓ సుబ్బారావు, జడ్పీ సీఈవో పురుషోత్తం, డిఇఓ రాజేశ్వర్, కలెక్టరేట్ ఏవో పవన్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.



## గట్టమ్మ తల్లిని దర్శించుకున్న హైకోర్టు న్యాయమూర్తి

ములుగు, సూర్యప్రతినిధి నవంబర్ 9 (మేజర్ న్యూస్): హైకోర్టు న్యాయమూర్తి అనిశెట్టి లక్ష్మీనారాయణ శనివారం ములుగు జిల్లా కేంద్రంలోని ఘట్టమ్మ తల్లిని దర్శించుకున్నారు. జాతీయ న్యాయ సేవల దినోత్సవ ఆవిర్భావ వేడుకల్లో పాల్గొనుటకు శనివారం జిల్లాకు విచ్చేసిన హైకోర్టు న్యాయమూర్తి అనిశెట్టి లక్ష్మి నారాయణ ను గట్టమ్మ దేవాలయం వద్ద మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందించి స్వాగతం పలికిన జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఎస్పి శభరిష్. అనంతరం హై కోర్ట్ న్యాయమూర్తి గట్టమ్మ దేవాలయంను సందర్శించి, దర్శనం చేసుకున్నారు. ఈ కార్యక్రమములో ఆర్డీఓ ఎన్. వెంకటేష్, డిఎస్పి రవీందర్, తదితరులు పాల్గొన్నారు.



## కుటుంబ సర్వేలో వివరాలు పక్కాగా నమోదు చేయాలి



**జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**

వరంగల్ ప్రతినిధి నవంబర్9 మేజర్ న్యూస్(సూర్య): సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను పక్కాగా నిర్వహిస్తూ గణకులు అందరి వివరాలు సేకరించాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. శనివారం వరంగల్ నగరం కాశిబుగ్గ ప్రాంతములో కొనసాగుతున్న సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వే ను పరిశీలించి పటిష్టంగా నిర్వహించుటకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా గణకుల ద్వారా వివరాల సేకరణ తీరు, ఫారం లలో నమోదు చేసే వివరాలను పరిశీలించి సేకరణ పూర్తయిన వివరాలు గణకులకు అడిగి తెలుసుకుని,ఏమైనా ఇబ్బందులు ఉంటే సూపర్వైజర్లకు,ప్రత్యేక అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సర్వేలో భాగంగా ఇంటింటికి స్టిక్కరింగ్ వేయడం పూర్తి చేశామని,ఈరోజు (శనివారం) నుండి ప్రభుత్వం నిర్దేశించిన ఫారం లో సామాజిక,ఆర్థిక, విద్య,ఉద్యోగ, ఉపాధి,రాజకీయ మరియు కుల వివరాలను ప్రతి కుటుంబం నుంచి సేకరించి నమోదు చేయడం జరుగుతున్నదని అన్నారు. ఎలాంటి పొరపాట్లు చేయకుండా జాగ్రత్తగా వివరాలను పొందుపరచాలని గణకులకు ఆదేశించారు.నియమించిన ప్రత్యేక అధికారులు క్షేత్రస్థాయిలో తిరుగుతూ సర్వేలో ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని కలెక్టర్ అన్నారు. కలెక్టర్ వెంట జెడ్పి సీఈఓ రామిరెడ్డి,సిపిఓ గోవిందరాజన్, ఉప



కమిషనర్ కృష్ణారెడ్డి, తదితరులు ఉన్నారు.

# రైతు పండించిన ప్రతీ గింజను కొంటాం

### అపోహలు వీడి కేంద్రాలలోకి ధాన్యాన్ని తీసుకురండి

### ఎమ్మెల్యే కడియం శ్రీహరి

అయినవోలు మేజర్ న్యూస్ సూర్య నవంబర్( 9 ): హనుమకొండ జిల్లా అయినవోలు మండల కేంద్రంలో గర్మిళ్లపల్లి వెంకటపురం గ్రామాల్లో పి ఏసి ఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే కడియం ప్రజా సంక్షేమంతో పాటు రైతు సంక్షేమం కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను శనివారం మాజీ ఉపముఖ్యమంత్రి స్టేషన్ ఘనపూర్ శాసనసభ్యులు కడియం శ్రీహరి



ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులను రాజుగా మార్చడమే కాంగ్రెస్ ప్రభుత్వం ధ్యేయమని అన్నారు. రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలని, రైతులు పండించిన ప్రతీ ధాన్యం గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందన్నారు. ఏ గ్రేడ్కు 2320, కామన్ రకానికి 2300 ధర చెల్లిస్తుందని, రైతులు దళారులను ఆశ్రయించి మోసపోవద్దని, సన్న రకం ధాన్యానికి 500 బోనస్ అందిస్తున్నట్లు తెలిపారు. బోనస్ ఇవ్వడం కలలో మాట అని ప్రతిపక్ష పార్టీలు, మధ్య దళారులు రైతులను ప్రలోభ పెట్టి అధికార పార్టీపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ మాట ఇస్తే మడప తిప్పే పార్టీ కాదు అని గుర్తు చేశారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ధనిక రాష్ట్రాన్ని అప్పుల పాలచేశారని మండిపడ్డారు. ఇందిరమ్మ ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా చేసుకుని పాలన సాగిస్తున్నామని చెప్పారు. దేశ చరిత్రలో ఎక్కడా లేని విధంగా బడ్జెట్లో రైతన్న కోసం 72 వేల కోట్లు కేటాయించడం జరిగిందని అన్నారు. అధికారం చేపట్టిన తర్వాత రైతుబంధు కింద దాదాపు 7,800 కోట్లను అందజేశామని చెప్పారు. అర్హులైన రైతన్నలకు 2 లక్షల వరకు రుణమాఫీకి శ్రీకారం చుట్టామని తెలిపారు. రైతు రుణమాఫీకి 18 వేల కోట్లు విడుదల చేశామని.. మిగిలిన 13 వేల కోట్లను కూడా ఈ డిసెంబర్ నెలలో రైతుల ఖాతాల్లో జమ చేస్తామని తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. రవాణా, హమాలీలు, గోనె సంచుల కొరత లేకుండా చూడాలని అన్నారు.అనంతరం అయినవోలు మండలం, గర్మిళ్లపల్లి గ్రామానికి చెందిన 6 మంది లబ్ధిదారులకు 6 లక్షల 696 రూపాయల విలువగల కళ్యాణ లక్ష్మి చెక్కులను



అలాగే ఇద్దరికీ ముఖ్యమంత్రి సహాయ నిధి లబ్ధిదారులకు 47 వేల రూపాయల విలువ గల చెక్కులను పంపిణీ చేశారు.అనంతరం అయినవోలు మండలం, వెంకటాపూర్ గ్రామానికి చెందిన 5 మంది లబ్ధిదారులకు 5 లక్షల 580 రూపాయల విలువగల కళ్యాణ లక్ష్మి చెక్కులను అలాగే 5గురికి ముఖ్యమంత్రి సహాయ నిధి లబ్ధిదారులకు 2 లక్షల 500 రూపాయల విలువ గల చెక్కులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర సహకార అపెక్స్ బ్యాంకు(టెస్కాబ్) చైర్మన్ మార్నేని రవీందర్రావు, మండల ప్రజా ప్రతినిధులు, అధికారులు, నాయకుల, తదితరులు పాల్గొన్నారు.



## కుల గణన సర్వేకు ప్రజలు సహకరించాలి

### చెన్నారావుపేట మండల నోడల్ ఆఫీసర్ నల్ల శ్రీవాణి

### గ్రామాల్లో ఇంటింటి సర్వే ప్రారంభం

చెన్నారావుపేట నవంబర్ 9 (సూర్య మేజర్ న్యూస్): కుల గణన సర్వేకు ప్రజలు సహకరించాలని చెన్నారావుపేట మండల నోడల్ ఆఫీసర్, ఎంపీడీవో నల్ల శ్రీవాణి, మండల పంచాయతీ అధికారి అంబటి శ్రీధర్ రాజులు అన్నారు. శనివారం గ్రామాలలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సామాజిక ఆర్థిక విద్య ఉపాధి రాజకీయ కుల ఇంటింటి కుటుంబ సర్వేను నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని 30 గ్రామాలలో 95 బ్లాక్ లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. 10 బ్లాకులకు ఒక్కొక్క సూపర్ వైజర్ చొప్పున 10 మందిని నియమించామని అలాగే ఇంటింటి సర్వే నిర్వహించడానికి 95 మంది ఎన్యుమరేటర్లను నియమించినట్లు తెలిపారు. ఎన్యుమరేటర్లు ఇంటింటికి తిరుగుతూ కుటుంబ సర్వేను చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామాలలో తిరుగుతూ సర్వేను పరిశీలించారు. గ్రామాలలోకి కుటుంబ సర్వే కోసం వచ్చే ఎన్యుమరేటర్లు, సిబ్బందికి ప్రజలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్లు ఆయేషా పర్వీన్, నరేందర్, కళ్యాణి, తిరుపతి, శశి కుమార్, ముక్కెర ఈశ్వర్, సృజన్, రణధీర్, రషీద్, కిషోర్ కుమార్, ఎన్యుమరేటర్లు, గ్రామపంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకోవాలి

### అసిస్టెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఫణి కుమార్

### గ్రామాల్లో ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమం

చెన్నారావుపేట నవంబర్ 9 (సూర్య మేజర్ న్యూస్): 18 సంవత్సరాలు నిండిన యువతీ యువకులు ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకోవాలని అసిస్టెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, చెన్నారావుపేట తహసిల్దార్ ఫణికుమార్ అన్నారు. శనివారం గ్రామాలలోని పోలింగ్ బూత్ లలో బూత్ లెవెల్ ఆఫీసర్లు ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా దరఖాస్తులను స్వీకరించారు. శనివారం, నేడు ఆదివారం రెండు రోజులపాటు గ్రామాలలోని పోలింగ్ బూత్ లలో ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమం ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు కొనసాగుతుందన్నారు. 18 ఏళ్లు నిండిన యువతీ యువకులు ఫారం 6 ద్వారా ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకోవాలన్నారు. అలాగే తప్పు, ఒప్పులు ఉంటే ఫారం 8 ద్వారా, ఓటర్ లిస్టులో నుండి తీసివేయాలంటే ఫారం 7 ద్వారా దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు.ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ




కార్యక్రమంలో క్లస్టర్ సూపర్ వైజర్లు మహమ్మద్ రషీద్, భూక్య మమత, మహమ్మద్ అంజద్ ఖాన్, డ్యాగల రాజు, బూత్ లెవల్ ఆఫీసర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పాడి కౌశిక్ రెడ్డి పై పోలీసుల దుశ్చర్య

# ప్రభుత్వ తీరును తీవ్రంగా ఖండిస్తున్నాం

### దళిత బంధు సాధన సమితి డివిజన్ నాయకులు

### సాధు నర్సింగరావు, నర్మెట సాంబయ్య

చెన్నారావుపేట నవంబర్ 9 (సూర్య మేజర్ న్యూస్): హుజరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పై పోలీసుల దుశ్చర్య ప్రభుత్వ తీరును తీవ్రంగా ఖండిస్తున్నామని రాష్ట్ర రెండవ విడత దళిత బంధు సాధన సమితి నర్సంపేట డివిజన్ నాయకులు సాధు నర్సింగరావు, నర్మెట సాంబయ్యలు అన్నారు. శనివారం చెన్నారావుపేట మండల కేంద్రంలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడారు.రాష్ట్రంలోని రెండవ విడత దళిత బంధు లబ్ధిదారుల తరపున పోరాటం చేస్తూ వారికి అండగా నిలిచిన హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అరెస్టును తీవ్రంగా దళిత బంధు కమిటీ తరపున ఖండిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం దళితుల కోసం పోరాడే నాయకుల పట్ల ఇలా దుర్మార్గంగా వ్యవహరించడం సరికాదన్నారు.శాంతియుతంగా దళిత బంధు లబ్ధిదారుల దరఖాస్తులు స్వీకరించడానికి వచ్చిన ఒక ఎమ్మెల్యేని పోలీసుల ద్వారా నిర్బంధించి భయపెట్టే ప్రయత్నం చేయడం దుర్మార్గం అని అన్నారు.కచ్చితంగా కౌశిక్ రెడ్డికి రాష్ట్రవ్యాప్తంగా ఉన్నటువంటి దళిత బంధు లబ్ధిదారులు అందరి





పక్షాన అండగా ఉంటామని దళితుల కోసం పోరాడే ఏ నాయకుడైన పార్టీలకు అతీతంగా కాపాడుకుంటామని వారు తెలిపారు. ప్రభుత్వం దళితుల అభివృద్ధి పై చిత్తశుద్ధి ఉంటే దళిత బంధు రెండో విడత నిధులు విడుదల చేయండి తప్ప కవ్వింపు చర్యలు పక్కకు పెట్టి ఇప్పటికైనా విడతలవారిగా దళిత బంధు నిధులు విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు.

# సర్వే ప్రక్రియలో ప్రభుత్వ మార్గదర్శకాలు పాటించాలి

### ఎలాంటి తప్పులు లేకుండా నమోదు చేయాలి

### జిల్లా ప్రత్యేక పర్యవేక్షణ అధికారి వినయ్ కృష్ణారెడ్డి

గణపురం నవంబర్ 09 మేజర్ న్యూస్ సూర్య:సర్వే ప్రక్రియలో ప్రభుత్వ మార్గదర్శకాలు పాటించాలని సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో ఎలాంటి తప్పులు లేకుండా ఎన్యుమరేటర్లు నిబద్ధత, అంకిత భావంతో పూర్తి చేయాలని జిల్లా ప్రత్యేక పర్యవేక్షణ అధికారి వినయ్ కృష్ణారెడ్డి తెలిపారు.శనివారం గణపురం మండల శివారు కొత్తపల్లి అవాసం, భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధి లోని హనుమాన్ నగర్ లో జరుగుతున్న సామాజిక, ఆర్థిక, ఉపాధి, రాజకీయ కుల సర్వే ప్రక్రియను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వే ప్రక్రియలో ఎన్యుమరేటర్లు బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. సర్వేపై ప్రజలకు ఏమైనా సందేహాలుంటే నివృత్తి చేయాల





న్నారు. ప్రజలు ఎలాంటి అపోహాలు లేకుండా ఎన్యుమరేటర్లకు సమాచారం ఇవ్వాలని సూచించారు. సర్వేలో ఏ ఒక్క కుటుంబాన్ని కూడా విడిచిపెట్టొద్దని, అన్ని కుటుంబాల వివరాలు సేకరణ సమగ్రంగా చేయాలని ఎన్యూమరేటర్లను ఆదేశించారు. సర్వేను అధికారులు తనిఖీ చేయాలని సూచించారు. ప్రజలు సమాచారాన్ని అందించి సర్వే సిబ్బందికి సహకరించాలని సూచించారు. తనిఖీలో ప్రత్యేక అధికారి ఎన్యూమరేటర్లును, సూపర్ వైజర్లును వివరాలు అడిగి తెలుసుకున్నారు. సర్వే ఫారాల నమోదును పరిశీలించారు. కోడ్లు స్పష్టం గా రాశారా, ఫార్మాట్లో ఉన్నాయా లేదా పరిశీలించి ఎలాంటి తప్పులు లేకుండా స్పష్టంగా వ్రాయాలని దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, మున్సిపల్ ప్రత్యేక అధికారి సిద్ధార్థ, ఆర్డీవో మంగీలాల్, మున్సిపల్ కమిషనర్ రాజేశ్వర్, తహసి ల్దార్లు సత్యనారాయణ స్వామి, ఎంపీడీవో ఎల్ భాస్కర్ కార్యదర్శి విజేందర్, సూపర్ వైజర్లు లక్ష్మి, చైతన్య తదితరులు పాల్గొన్నారు.



# మహిళ హత్య

వెంకటాపూర్(రామప్ప) నవంబర్ 9మేజర్ న్యూస్ సూర్య : భూపాలపల్లి జిల్లా వెంకటాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గుర్రంపేట గ్రామానికి చెందిన సకినాల సరస్వతి (45) శుక్రవారం రాత్రి హత్యకు గురైంది. ఈ సంఘటన శనివారం ఉదయం వెలుగులోకి వచ్చింది. గుర్రంపేట గ్రామస్తులు ఇచ్చిన సమాచారం మేరకు ములుగు సీఐ శంకర్, వెంకటాపూర్ ఎస్ ఐ జక్కుల సతీష్ హత్య జరిగిన ప్రదేశాన్ని సందర్శించి సంఘటన తీరును పరిసలించారు. క్లూజ్ టీం, డాగ్ స్క్వాడ్ బృందం సైతం హత్య జరిగిన ప్రదేశాన్ని సందర్శించి పరిశీలన చేసారు. హత్య కు గురైన సరస్వతి భర్త గతం లోనే మృతి చెందగా ఆమె ఒంటరిగా జివిస్తుంది.ఈ క్రమంలో సరస్వతి శుక్రవారం అర్ధరాత్రి హత్య కు గురైంది.శనివారం ఉదయం రక్తపు మడుగులో నిర్జీవంగా పడి ఉండటాన్ని గమనించిన గ్రామస్తులు వెంకటాపూర్ పోలీసులకు సమాచారం ఇవ్వగా మృతురాలి సోదరుడు ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తునట్టు ఎస్ ఐ సతీష్ తెలిపారు. త్వరలోనే నిందితులను పట్టుకుంటామని అన్నారు.

### నేడు భీమదేవరపల్లి మండలంలో

### పర్యటించనున్న కేంద్రమంత్రి బండి సంజయ్

భీమదేవరపల్లి నవంబర్ 9 మేజర్ న్యూస్ : భీమదేవరపల్లి మండ లంలోని రంగయ్య పల్లి గ్రామంలో ఈ మధ్యకాలంలో గ్రామానికి చెందిన ఎర్రోజు పద్మ కుమారుడు అరుణ్ ఇంటి మీద పిడుగు పడటంతో ఇల్లు పూర్తిగా దగ్ధం అవడం జరిగింది ఆ కుటుంబాన్ని పరామర్శించి వారికి ఓదార్పు ఇవ్వడానికి వస్తున్నట్లు పార్టీ శ్రేణులు మండల అధ్యక్షుడు పృధ్వీరాజ్ గౌడ్ పేర్కొన్నారు.రంగయ్య పల్లి లో ఒకటి 30 గంటలకి రానున్నట్లు సమాచారం.

## సర్వే ప్రక్రియ తో దేశం మొత్తం తెలంగాణ ను గమనిస్తుంది

### రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు

### మహోన్నత కార్యక్రమంలో భాగస్వాములు అవుతున్నారని

### జిల్లా కలెక్టర్లును,ఎన్యూమరేటర్లు ను అభినందించిన ఉప ముఖ్యమంత్రి

వరంగల్ ప్రతినిధి నవంబర్9 మేజర్ న్యూస్(సూర్య): సమగ్ర కుటుంబ సర్వే తో యావత్తు దేశం మొత్తం తెలంగాణ ను గమనిస్తుందని రాష్ట్ర ఉప ము ఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు అ న్నారు. సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి ,రాజకీయ మరియు కుల సర్వే ప్రక్రి యపై శనివారం క్యాంపు కార్యాలయం నుండి సీఎస్ శాంతి కుమారి,ప్రధాన కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానీ



యాల తో కలిసి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన ఉప ముఖ్యమంత్రి. వరంగల్ కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలు నుండి పాల్గొన్న జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద.ఈ సందర్భంగా హౌస్ లిస్టింగ్ పూర్తిచేసుకుని నేటి నుంచి ఇంటింటి సర్వే ప్రారంభ మవుతున్న నేపథ్యంలో కలెక్టర్ల పర్యవేక్షణలో ఎన్యూమరేటర్లు పకడ్బందీగా నమోదులు చేయాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు తెలిపారు.జిల్లాలో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను నిర్వహిస్తున్న క్రమంలో ప్రజలకు అనేక సందేహాలు వస్తుంటాయని నివృత్తి చేస్తూ ముందుకు సాగాలని సూచించారు.ఎలాంటి సందేహాలున్నా ఎన్యూమరేటర్లు కలెక్టర్లు దృష్టికి తేవాలని పేర్కొన్నారు.సర్వేపై ప్రజలతో మమేకం అయితే సందేహాలు ఏమిటో తెలుస్తామని తక్షణమే నివృత్తి చేయడానికి చర్యలు చేపట్టాలని కలెక్టర్లకు తెలిపారు.ప్రజలు ఎలాంటి అపోహాలు పడకుండా ఎన్యూమరేటర్లు కు సమాచారం ఇవ్వాలని సూచించారు. మంత్రులు,ఎమ్మెల్యేలు సర్వేలో భాగస్వాములు అయ్యేల ఆహ్వానించాలని ఉప ముఖ్యమంత్రి తెలిపారు. సమగ్ర కుటుంబ సర్వేలో సమాచార సేకరణ వల్ల అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు ద్వార ఆర్థికాభివృద్ధికి కృషి చేయడానికి దోహదపడతాయని తెలిపారు. హౌస్ లిస్టింగ్ సర్వే దిగ్విజయంగా నిర్వహించారని,అదే ఉత్సాహంతో సర్వే పూర్తి అయ్యే వరకు పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు.సర్వే సమాచారం గ్రామ స్థాయిలో పట్టణాల ప్రధాన కూడళ్ళలో హోర్డింగ్స్ ఏర్పాటు చేయాలని సూచించారు.కలెక్టర్లతో పాటు అన్ని స్థాయిలలోని అధికారులు సర్వే ప్రక్రియ ను పరిశీలిస్తూ సిబ్బందికి తగు, సలహాలు సూచనలు ఇవ్వాలని, ప్రధానంగా పట్టణాలపై దృష్టి పెట్టాలని కోరారు. వరంగల్ కలెక్టరేట్ నుండి ఈవీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, ఇంచార్జి అదనపు కలెక్టర్ విజయలక్ష్మి,జెడ్పి సీఈఓ రామిరెడ్డి,సిపిఓ గోవిందరాజన్, సంబం ధిత జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.






## ప్రత్యేక ఓటర్ నమోదు కార్యక్రమాన్ని

## సద్వినియోగం చేసుకోవాలి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

వరంగల్ ప్రతినిధి నవంబర్9 మేజర్ న్యూస్(సూర్య): ప్రత్యేక ఓటర్ నమోదు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద సూచిం చారు.(స్వీప్)ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమం - 2025 లో భాగంగా వరంగల్ జిల్లావ్యాప్తంగా శనివారం, ఆదివారం నవంబర్ 10 వ తేదీన ప్రత్యేక ఓటరు నమోదు నిర్వహిస్తున్నామని తెలిపారు. జనవరి 1వ తేదీ 2025 నాటికి 18 సంవత్సరాలు నిండే యువత,కొత్త ఓటర్ గా నమోదు చేసుకునేందుకు,మార్పులు సవరణకు,వెలువడిన ఓటరు జాబితాలో అభ్యంతరాల తెలిపేందుకు కోసం బూత్ లెవల్ ఆఫీసర్లు తమ బూత్ కార్యాలయాల్లో అందుబాటులో ఉంటారన్నారు.నూతన ఓటరు గా నమోదుకు ఫామ్ -6, అక్టోబర్ 29 న విడుదల చేసిన ఓటర్ ముసాయిదా లో అభ్యంతరాల కోసం ఫారం - 7,సవరణలకు ఫారం - 8 దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.ప్రజలు. ఆన్లైన్లో ర్ఫ్టోటట్ఛ్ఛిజీ.జౌఠి.జీ వెబ్సైటు ద్వారా కూడా దరఖాస్తూ చేసుకోవచ్చునని కలెక్టర్ తెలిపారు.

## 18 సంవత్సరాల నిండిన యువతీ,

## యువకులు ఓటరు గా నమోదు చేసుకోవాలి

### తహసిల్దార్ సత్యనారాయణ



శాయంపేట, నవంబర్ 9, ( సూర్య న్యూస్) : 18 సంవత్సరాలు నిండిన యువతీ,యువకులు తమ ఓటు హక్కు కోసం ఓటరుగా నమోదు చేసుకోవాలని తహసిల్దార్ కల్వల సత్యనారాయణ తెలిపారు. రాష్ట్ర ఎలక్షన్ కమిషనర్ ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న కొత్త ఓటర్ మరియు ఓటర్ సవరణ కార్యక్రమాన్ని తహసిల్దార్ కల్వల సత్యనారాయణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శనివారం మరియు ఆదివారం జరిగే కార్యక్రమంలో భాగంగా శాయంపేట మండలంలోని 42 పోలింగ్ కేంద్రాలకు బి ఎల్ వో లు, సూపర్వైజర్స్ అన్ని గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాల వద్ద 6, 7, 8 ఫారాలను కొత్తగా 18 సంవత్సరాలు నిండిన వారికి ఇవ్వడం జరుగుతుందన్నారు. అలాగే పేరు మార్పుడి, తొలగింపు పారాలను పోలింగ్ కేంద్రాల వద్ద అందుబాటులో ఉంటాయన్నారు. శనివారం 15 పోలింగ్ కేంద్రాలను పర్యవేక్షించి అధికారులకు పలు సూచనలు చేశారు. స్పెషల్ క్యాంపెయిన్ డే సందర్భంగా బి ఎల్ వో లు శనివారం, ఆదివారం అందుబాటులో ఉంటారని, 2025 జనవరి ఒకటో తారీకు వరకు 18 సంవత్సరాలు నిండిన యువతి,యువకులు ఓటరుగా నమోదు చేసుకోవాలని అన్నారు. ఓటర్ లిస్టులో ఓటరుగా నమోదై ఉండి ఏవైనా తప్పులు ఉన్నట్లయితే ఫారం 8 ద్వారా సవరణ చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలోసూపర్వైజర్లు ఆర్ ఐ రమేష్, సీనియర్ అసిస్టెంట్ అచ్చారావు, జూనియర్ అసిస్టెంట్ శైలజ, బిఎల్వోలు వందేటి సత్యం, సదయ్య, రత్నమాల, శ్వేత, రాజు, తులసి, మోహన్ తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ భద్రకాళీ అమ్మ వారిని దర్శించుకున్న హైకోర్టు న్యాయమూర్తి సుజయ్ పాల్

హనుమకొండ, నవంబర్ 09, సూర్య న్యూస్ : వరంగల్ మహా నగరంలోని చరిత్ర ప్రసిద్దిగాంచిన శ్రీ భద్రకాళీ దేవస్థానాన్ని తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సుజోయ్ పాల్ కు టుంబ సమేతంగా సందర్శించి అమ్మ వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి విచ్చేసిన న్యాయమూర్తికి ఆలయ ఈఓ శేషు భారతి , ప్రధాన అర్చకులు శ్రీ భద్రకాళి శేషులు పూర్ణ కుంభం , మంగళవాద్యాలతో ఘన స్వాగతం పలికారు. ముందుగా ఆది శంకరాచార్యులను, వల్లభ గణపతిని దర్శించిన అనంతరం ఆలయంలో అమ్మ వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజానంతరం అర్చకులు, వేద పండితులు మహదాశీర్వచనం నిర్వహించి దేవాలయ స్థల పురాణం వివరించి అమ్మ వారి శేష వస్త్రాలు, ప్రసాదము అందచేశారు. కార్యక్రమంలో న్యాయ మూర్తులు, న్యాయవాదులు, పోలీస్ అధికారులు పాల్గొన్నారు. అదేవిధంగా ప్రభుత్వ విప్ , వేముల వాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, దేవాదాయ ధర్మాదాయ శాఖ కమిషనర్ ఎన్. శివశంకర్ కుటుంబ సమేతంగా అమ్మ వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## ధాన్యం కొనుగోళ్లు ప్రక్రియ పర్యవేక్షణకు

# ప్రత్యేక అధికారులను నియమించాలి

### ప్రత్యేక అధికారి వినయ్ కృష్ణారెడ్డి

భూపాలపల్లి రూరల్ నవంబర్ 9 మేజర్ న్యూస్ సూర్య:ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ పర్యవేక్షణ కు ప్రత్యేక అధికారులను నియమించాలని ప్రత్యేక అధికారి వినయ్ కృష్ణారెడ్డి తెలిపారు.ధాన్యం కొనుగోళ్లు, ఇంటింటి కుటుంబ సర్వే ప్రక్రియపై రెవెన్యూ, పంచాయతి రాజ్, విద్యా, మండల ప్రత్యేక అధికారులతో శనివారం ఐడిఓసి కార్యాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో ప్రత్యేక అధికారి వినయ్ కృష్ణారెడ్డి హాజరయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేటాయించిన మిల్లుల్లో ఆన్లైన్ నమోదు ప్రక్రియ పర్యవేక్షణకు ప్రతి మిల్లుకు సిబ్బందిని నియమించాలని ఆదేశించారు. ఆన్లైన్ చేయడంలో జాప్యం జరిగితే రైతులకు పే మెంట్స్ చెల్లింపు ఆలస్యం జరుగుతుందని అందువల్ల ఆన్లైన్ చేయడంలో జాప్యం జరుగకుండా చూడాలని తెలిపారు. ఓపిఎమ్మెస్ ఎంట్రీ నూరుశాతం పూర్తి చేయాలని సూచించారు. రైతు కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తేగానే ముందుగా ట్యాబ్ లో ఎంట్రీలు






నమోదులు పరిశీలించాలని తెలిపారు. కొనుగోలు చేసిన ధాన్యం ట్యాగ్ చేసిన మిల్లులకు రవాణా చేయాలని, రవాణాలో జాప్యం కావొద్దని తెలిపారు. కొనుగోలు ప్రక్రియపై ప్రతి రోజు పర్యవేక్షణ చేయాలని సూచించారు. ప్యాడి క్లీనర్లు, తేమ శాతం కొలిచే యంత్రాలు, తార్పాలిన్లు తదితర పరికరాలు కొనుగోలు కేంద్రాల్లో అందుబాటులో ఉండాలని తెలిపారు. కుటుంబ సర్వే ప్రక్రియ గురించి మాట్లాడుతూ ఇంటింటి నుండి ఎన్యూమరేటర్లు సేకరించిన డేటాను రహస్యంగా ఉంచాలని తెలిపారు. సమాచారం బయటికి వెళ్లకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని తెలిపారు. సర్వే ఫారాలను భద్రపరచాలని తెలిపారు. క్షేత్ర స్థాయిలో తనిఖీలు నిర్వహించాలని ఎలాంటి పొరపాట్లుకు తావులేకుండా సర్వే చేయాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, సిపిఓ బాబురావు, డిపిఓ నారాయణ రావు, డిఆర్డీఓ అవినాష్, డిఈఓ రాజేందర్, బిసి సంక్షేమ అధికారి శైలజ తదితరులు పాల్గొన్నారు.

# సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను పకడ్బందీగా నిర్వహించాలి

### జిల్లా కలెక్టర్లు ఎన్యూమరేటర్లలతో నిరంతర పర్యవేక్షణ చేయాలి


### కార్యక్రమానికి రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలను ఆహ్వానించాలి

### సర్వే ప్రక్రియను యావత్తు దేశం మొత్తం తెలంగాణను గమనిస్తుంది

### ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క

జనగామ అర్బన్, నవంబర్ 9 , మేజర్ న్యూస్: జిల్లాలో హౌస్ లిస్టింగ్ పూర్తిచేసుకుని శనివారం నుండి ఇంటింటి సర్వే ప్రారంభమవుతున్న నేపథ్యంలో జిల్లా కలెక్టర్లు ఎన్యూమ రేటర్లు సర్వే ప్రక్రియను పకడ్బందీగా నమోదు చేసే విధంగా తగు చర్యలు చేపట్టాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు తెలిపారు. శనివారం నుండి ప్రారంభమైన సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సమగ్ర సర్వే ఇంటింటి కుటుంబ సర్వే పై సీ.ఎస్. శాంతికుమారి, ప్రధాన కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియాలతో కలిసి జిల్లా కలెక్టర్లుతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ శనివారం నుంచి సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వే ప్రారంభమవుతున్న నేపథ్యంలో ప్రజలకు అనేక సందేహాలు వస్తుంటాయని నివృత్తి చేస్తూ ముందుకు సాగాలని సూచించారు. ఎలాంటి సందేహాలున్నా ఎన్యూమరేటర్లు జిల్లా కలెక్టర్ల దృష్టికి తీసుక రావాలని పేర్కొన్నారు. సర్వే పై ప్రజలతో మమేకం అయితే సందేహాలు ఏమిటో తెలుస్తామని తక్షణమే నివృత్తి చేయడానికి చర్యలు చేపట్టాలని తెలిపారు. ప్రజలు ఎలాంటి అపోహలు పడకుండా ఎన్యూమరేటర్లు కు సమాచారం ఇవ్వాలని సూచించారు. సర్వే ప్రక్రియలో ప్రజల పట్ల ఎన్యూమరేటర్లు భాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. మంత్రులు, ఎమ్మెల్యేలు సర్వేలో భాగస్వాములు అయ్యేలా ఆహ్వానించాలని తెలిపారు. సమగ్ర కుటుంబ సర్వే








చాలా మంచి కార్యక్రమమని ప్రజల సమగ్ర సమాచారం సేకరణ వల్ల అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అందించి వారి ఆర్థికాభివృద్ధికి కృషి చేయడానికి దోహదపడతాయని తెలిపారు. హౌస్ లిస్టింగ్ సర్వే దిగ్విజయంగా నిర్వహించారని, అదే ఉత్సాహంతో సర్వే ఆసాంతం పూర్తి అయ్యే వరకు పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు. సర్వే ప్రక్రియలో ప్రభుత్వ మార్గదర్శకాలను పాటిస్తూ ఎలాంటి ఇబ్బంది లేకుండా ముందుకు తీసుకెళుతున్నారని భాగస్వామ్యం అయిన కలెక్టర్లను, ఎన్యూమరేటర్లు ను, ప్రణాళికా శాఖ అధికారులను డిప్యూటీ సీఎం అభినందించారు. ఇదే రీతిలో కుటుంబ సర్వేను విజయవంతంగా నిర్వహించాలని కోరారు. మనదేశంలో జరిగే అతిపెద్ద కార్యక్రమాన్ని సిబ్బంది నిబద్ధత, అంకితభావంతో సర్వే విజయవంతం చేయాలని అన్నారు. యావత్తు దేశం మన రాష్ట్రం చేపడుతున్న సర్వేను గమనిస్తుందని నిబద్ధతతో పూర్తి చేసి ఆదర్శంగా నిలవాలని వివరించారు.దేశంలో ప్రగతిశీల భావాలను, కార్యక్రమాలను వ్యాప్తి చేయడానికి సర్వే ఉపయోగ పడుతుందని తెలిపారు. ఏవైనా సమస్యలు తలెత్తితే జిల్లా కలెక్టర్లు, ప్రణాళిక శాఖ ముఖ్య కార్యదర్శి, ఉన్నతాధికారుల దృష్టికి తీసుక రావాలని, వచ్చిన సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరించాలని తెలిపారు. సర్వే సమాచారం గ్రామ స్థాయిలోని చిట్ట చివరి ఇంటికి చేరే విధంగా విస్తృతంగా ప్రచారం నిర్వహించాలని, గ్రామాలు, పట్టణాల ప్రధాన కూడళ్ళలో హోర్డింగ్స్ ఏర్పాటు చేయాలని సూచించారు. కలెక్టర్లతో పాటు అన్ని స్థాయిలలోని అధికారులు సర్వే ప్రక్రియ ను పరిశీలిస్తూ సిబ్బందికి తగు, సలహాలు సూచనలు ఇవ్వాలని, ప్రధానంగా పట్టణాలపై దృష్టి పెట్టాలని కోరారు. వీసీ లో జిల్లా కలెక్టరేట్ నుండి కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, అదనపు కలెక్టర్ లు పింకేష్ కుమార్, రోహిత్ సింగ్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ లు ఆర్డీఓ, వివిధ శాఖలకి సంబందించిన జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# పాలకుర్తిలో కాంగ్రెస్ పార్టీకి ఎదురు దెబ్బ

## కెసిఆర్ సమక్షంలో బి ఆర్ ఎస్ పార్టీలో చేరిన ఎస్ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరిపాటి శ్రీనివాస్ రెడ్డి

రాయపర్తి. నవంబర్ 9 ( మేజర్ న్యూస్ సూర్య): పాలకుర్తిలో అధికార కాంగ్రెస్ పార్టీకి ఎదురు దెబ్బ తగిలింది రాయపర్తి మండలం మైలారం గ్రామానికి చెందిన ప్రముఖ సంఘ సేవకుడు అనతి కాలంలోనే ఎన్నో సామాజిక కార్యక్రమాలు చేసి నిరుపేదలకు అండగా ఉంటూ మంచి గుర్తింపు పొందిన కాంగ్రెస్ నాయకుడు ఎస్.ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరిపాటి శ్రీనివాస్ రెడ్డి శనివారం అధికార కాంగ్రెస్ పార్టీని వీడి పెద్ద ఎత్తున కార్యకర్తలతో కలిసి మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ సమక్షంలో ఎర్రవల్లిలో బి ఆర్ ఎస్ పార్టీలో చేరారు ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి గారికి కేసీఆర్ గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు మీలాంటి నాయకులు పార్టీకి ఎంతో అవసరం అన్నారు ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ పాలకుర్తిలో బి ఆర్ ఎస్ పార్టీ పూర్వ వైభవం కోసం మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆధ్వర్యంలో తన వంతు కృషి చేస్తానన్నారు కాగా శ్రీనివాస్ రెడ్డి గత అసెంబ్లీ ఎన్నికలలో కీలక పాత్ర పోషించి కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేసిన మామిడాల యశస్విని రెడ్డి గెలుపు కోసం కృషి చేశారు యశస్వి రెడ్డి ఎమ్మెల్యేగా గెలుపొందాక కొద్ది కాలంలోనే అతను కాంగ్రెస్ పార్టీకి దూరం అవుతూ శనివారం మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆధ్వర్యంలో కేసీఆర్ సమక్షంలో బి ఆర్ ఎస్ పార్టీలో చేయడంతో రాయపర్తి లో రాజకీయం పట్ల ఆసక్తికరమైన మాటలు వినబడుతున్నాయి ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ జిల్లా నాయకులు బిల్లా సుధీర్ రెడ్డి మండల పార్టీ అధ్యక్షుడు మూనావత్ నరసింహ నాయక్ మాజీ జడ్పిటిసి రంగు కుమార్ మండల



ఉపాధ్యక్షుడు యండి నయీమ్ పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు మాజీ సర్పంచులు గారి నరసయ్య బోనగిరి ఎల్లయ్య గాదే రవీందర్ రెడ్డి ప్రసాద్ నాయకులు ఎలమంచిలి శ్రీనివాస్ రెడ్డి యాక నారాయణ సుధాకర్ రెడ్డి తాళ్లపల్లి సంతోష్ గౌడ్ మండల శ్రీధర్ బొడ్డు రంగయ్య కుమారస్వామి కాశినాదం కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐఎం మూడవ మహాసభను విజయవంతం చేయండి

### సిపిఐఎం జిల్లా కార్యదర్శి బందు సాయిలు

భూపాలపల్లి రూరల్ నవంబర్ 9 మేజర్ న్యూస్ సూర్య;భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు జయశంకర్ భూపాలపల్లి జిల్లా(సిపిఐఎం ) మూడవ మహాసభలు నవంబర్24,25 తేదీలలో కామ్రేడ్ సీతారాం ఏచూరి నగర్, భూపాలపల్లి జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్నామని, ఈ మహాసభల జయప్రదానికి, భవిష్యత్తు పోరాటాలకు సహకరించాలని సిపిఐ ఎం జిల్లా కార్యదర్శి బందు సాయిలు పిలుపునిచ్చారు.జిల్లా కేంద్రంలో కామ్రేడ్ సీతారాం ఏచూరి నగర్ లో ఈ మహాసభలు రెండు రోజులపాటు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ మహాసభలకు సిపిఎం కేంద్ర కమిటీ నాయకులు కామ్రేడ్ గొల్లపల్లి నాగయ్య , సిపిఎం రాష్ట్ర నాయకులు కామ్రేడ్ జై.వెంకటేష్ ముఖ్య అతిథులుగ హాజరుకానున్నారని తెలియజేశారు. ఈ మహాసభలకు జిల్లా నుండి వందలాదిమంది ప్రతినిధులు భూపాలపల్లి హాజరవుతారని, మహాసభల జయప్రదానికి ప్రతి ఒక్కరూ హార్దిక ,ఆర్థిక సహకారాన్ని అందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ మహాసభలో గత మూడు సంవత్సరాల కాలంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన పోరాటాలను



సమీక్షించుకొని, భవిష్యత్తులో ప్రజల సమరశీల పోరాటాలకు రూపకల్పన చేస్తామని వివరించారు.ప్రభుత్వాలు ప్రజా సమస్యలు పరిష్కరించని ఎడల దశల వారి సమలశిర పోరాటాలు చేస్తామని ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాడడానికి రూపకల్పన చేయడానికి సిపిఎం జిల్లా మహాసభలు నిర్వహిస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కంపేటి రాజయ్య, చెన్నూరు రమేష్, పోలం పెద్ద రాజేందర్, పార్టీ జిల్లా నాయకులు వెలిశెట్టి రాజయ్య, గుర్రం దేవేందర్, చింతల రజనీకాంత్, సూదుల శంకరు, ఎస్. ప్రీతి, ఆతుకూరి శ్రీకాంతు తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి సభ్యత్వ నమోదుకు ప్రజల్లో పెరుగుతున్న ఆదరణ



### బిజెపి జిల్లా నాయకులు కంభంపాటి ప్రతాప్

చెన్నారావుపేట నవంబర్ 09 (సూర్య మేజర్ న్యూస్): దేశ ప్రధాని నరేంద్ర మోడీ చేపడుతున్న అభివృద్ధితో ప్రజల్లో రోజురోజుకు ఆదరణ పెరుగుతూ సభ్యత్వ నమోదుకు సంపూర్ణ మద్దతు లభిస్తుందని బిజెపి జిల్లా నాయకులు, నర్సంపేట నియోజకవర్గ కాంటెస్టెంట్ బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి కంభంపాటి ప్రతాప్ (పుల్లారావు) అన్నారు. శనివారం మండల కేంద్రంలో బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రపంచంలోనే అతిపెద్ద జాతీయ పార్టీ భారతీయ జనతా పార్టీ అని అన్నారు. బిజెపిలో కార్యకర్తలే నాయకులని, నాయకత్వ లక్షణాలతో కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టి అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి ఫలాలను ప్రజల్లోకి తీసుకు వెళ్లాలన్నారు. 2019 సంవత్సరంలో దాదాపు 11 లక్షల మంది తెలంగాణలో సభ్యత్వ నమోదు చేసుకోవడం జరిగిందన్నారు. మొన్న పార్లమెంట్ ఎన్నికల్లో 8 ఎంపీ సీట్లు గెలుచుకొని బిజెపి తన సత్తా చూపిందని ఈ విజయానికి బిజెపి కార్యకర్తలే కారణమని కొనియాడారు. ఈసారి తెలంగాణలో 50 లక్షల వరకు నూతన సభ్యత్వాలను నమోదు చేయాలని కార్యకర్తలకు ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు వనపర్తి మల్లయ్య, దామెరుప్పుల రాజశేఖర్, మామిడాల రమేష్, కూనమల్ల పృధ్వీరాజ్, బాల్నె జగన్, పంజాల రాము, పాల్గొన్నారు.

## కుటుంబ సర్వే ను పరిశీలించిన డీపీఓ



గీసుగొండ నవంబర్ 9 మేజర్ న్యూస్ (సూర్య): సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో ప్రజలందరు భాగస్వామ్యులు అయి ప్రభుత్వ పథకాలకు అర్హత పొందాలని జిల్లా పంచాయితి అధికారి కటకం కల్పన అన్నారు.సర్వే కొరకు వచ్చే అధికారులకు సరియైన సమాచారం అందించాలన్నారు.గీసుగొండ మండలములోని మచ్చాపూర్, అనంతారం, ఎలుకుర్తీ గ్రామాల్లో నిర్వహిస్తున్న సర్వేను శనివారం పరిశీలించారు.ఈ సంధర్భంగాడిపిఓ కల్పన మాట్లాడుతూ ఎన్యుమ్ నేటర్లు కుటుంబ యజమానులకు ముందస్తు సమాచారం ఇచ్చి సర్వే చేయాలని సర్వే గైడ్ లైన్స్ పాటించాలన్నారు. సమాచారం తప్పుగా నమోదు చేస్తే ఎన్యుమ్ నేటర్ల పై చర్యలు తప్పవని హెచ్చరించారు.సర్వే చేపడుతున్న సమయములో ప్రజలకు సర్వే ఉద్దేశాన్ని వివరించి సరియైన సంమాచారం తెలిపే విధంగా ప్రజలను సన్నద్ధం చేయాలన్నారు. మండలములో చేపడుతున్న సర్వేను మండల ప్రత్యేక అధికారి డి.సురేష్,తహసీల్దార్ యం.డి రియాజుద్ధిన్, ఎంపిడిఓ వి.కృష్ణవేణీ, ఎంపీఓ అడేపు ప్రభాకర్, ప్రత్యేక అధికారులు ,మండల స్ధాయి అధికారులు విజయ లక్ష్మి,సుధాకర్ ,వేణు ,రవీందర్, ఉదయ శ్రీ,చంద్రకాంత్,సురేష్ కుమార్,శ్రీకాంత్ రెడ్డి,శ్రీనివాస్, ఆయా గ్రామాల పంచాయితి కార్యదర్షులు, ఎన్యూమినేటర్లు,గ్రామస్థులు పాల్గొన్నారు.

## అయ్యప్ప ఆలయ నిర్మాణానికి విరాళం అందజేత



ఏటూరు నాగారం. నవంబర్ 9. మేజర్ న్యూస్ సూర్య: ఏటూరు నాగారం మండల కేంద్రంలో అత్యంత వైభవంగా నిర్మాణం అవుతున్న హరిహర పుత్రుడు అయ్యప్ప దేవాలయ నిర్మాణమునకు తమ వంతు సహా యంగా రామన్నగూడెం వాస్తవ్యులు అప్పని సమ్మయ్య ముత్తమ్మ దంపతులు సహృదయంతో ముందుకు వచ్చి 24 వేల రూపాయల విలువగల వెండి బంగారు వస్తువులను ఆలయ కమిటీకి శనివారం అందజేసినారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ నిర్వాహకులు బొలసాని గౌరీ శంకర్ మాట్లాడుతూ ఒక ఎకరం స్థలంలో అయ్యప్ప ఆలయ నిర్మాణం దాదాపు పూర్తిగా వచ్చిందని అతి త్వరలోనే విగ్రహ ప్రతిష్టాపన జరుగుతుందని సహకరించిన ప్రతి ఒక్కరికి హరిహరపుత్ర అయ్యప్ప ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రామన్నగూడెం శివాలయం కమిటీ చైర్మన్ ఎగ్గడి కోటయ్య , గురుస్వామి అల్లి శీను, ఆకుల రోశయ్య తదితరులు పాల్గొన్నారు.

## 8 ఇంక్ లైన్ రహదారిపై లారీలు నిలిపితే జరిమానా

### రహదారి వెంట బోర్డులు ఏర్పాటు చేసిన సింగరేణి అధికారులు




గణపురం (రూరల్) మేజర్ న్యూస్ సూర్య:8 ఇంక్ లైన్ రహదారిపై లారీలు నిలిపితే జరిమానా విధించడం జరుగుతుందని రహదారి వెంట సింగరేణి అధికారులు బోర్డులు ఏర్పాటు చేసారు. గత నెలలో 8 ఇంక్ లైన్ ప్రధాన రహదారి వెంట బొగ్గు లారీలు రెండువైపులా నిలిపివేయడంతో వాహనదారులకు పాదచారులకు ఇబ్బందులు కలుగుతున్నాయని సూర్య దినపత్రికలో కథనం ప్రచురితమైంది దీంతో సింగరేణి సెక్యూరిటీ సిబ్బంది లారీలను అసోసియేషన్ పార్కింగ్ స్థలానికి తరలించారు. మరోసారి రహదారి వెంట లారీలను నిలిపివేయకుండా ముందస్తు చర్యగా పలుచోట్ల సింగరేణి అధికారులు రహదారి వెంట లారీలను నిలిపితే రూపాయలు వెయ్యి జరిమానా విధించడం జరుగుతుందని హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేశారు.

# ఎవరి మనోభావాలు దెబ్బతినకుండా ప్రతిష్టాపన

## హనుమాన్ గుడివద్దనే భారీ విగ్రహం



ఏటూరునాగారం నవంబర్ 9 మేజర్ న్యూస్ సూర్య: ఏటూర్ నాగారం మండల కేంద్రంలో శ్రీఅభయాంజనేయస్వామి విగ్రహాన్ని ఎవరి మనోభావాలు దెబ్బతిన కుండా ప్రతిష్టాపన చేసేందుకు గ్రామస్తులు, ప్రజలు, రామభక్తులు, ఆంజనేయ భక్తులు, అయ్యప్పభక్తులు, భవాని మాలధారులు అభిష్టం మేరకు నిర్ణయం తీసు కున్నట్లు సాయిబాబా ఆలయ కమిటీ చైర్మన్ పెండ్యాల ప్రభాకర్, సీతారామచం ద్రస్వామి ఆలయ చైర్మన్ అలువాల శ్రీనివాస్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. వై జంక్షన్ వద్ద నిర్మించాలని హనుమాన్ విగ్రహాన్ని నిర్మించాలని గత నాలుగు ఏళ్ల క్రితం తీసుకున్న నిర్ణయం. అనివార్య కారణాల వల్ల ఆలస్యం అయ్యింది. వైజంక్షంన్లో ఉన్న అమరవీరుల విగ్రహాలను గౌరవిస్తూ భక్తిభావంతో హనుమాన్ విగ్రహాన్ని ప్రతిష్టించాలని ఆలోచనలో ఉన్నట్లు తెలిపారు. గ్రామ పెద్ద అయిన కాకులమర్రి లక్ష్మీనర్సింహారావు సహకారంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టాలని అనుకున్నామన్నారు. అయితే కొంత మంది ఆదివాసీ నాయకులు అభ్యంతరాలు వ్యక్తం చేయడంతో దానిని క్రాస్రోడ్డులోని హనుమాన్ గుడివద్ద నిర్మించి ప్రతిష్టిం చేందుకు నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. అనవసరమైన ప్రకటనలు చేసి హిందువుల మనోభావాలను దెబ్బతియ్యవద్దని, రెచ్చగొట్టె ప్రకటనలు చేయరాదని కోరుతున్నాము. ఇప్పటి వరకు గిరిజనులు, గిరిజనేతరులు అన్నదమ్ములు లాగానే ఉన్నామని, ఇతర ప్రాంతాలకు చెందిన వారు కావాలని రెండు వర్గాల మధ్య చిచ్చుపెడుతున్నారన్నారు. కాబట్టి క్రాస్రోడ్డులోని హనుమాన్ గుడి వద్ద నిర్మించతలపెట్టిన హనుమాన్ విగ్రహానికి అన్ని వర్గాల ప్రజల సహకరించి ప్రతిష్టాపన విజయవంతం అయ్యేలా చూడాలని కోరుతున్నాము.

## సర్వేలో తప్పులు లేకుండా వివరాలు నమోదు చేయాలి



పర్వతగిరి (నవంబర్ 9 )సూర్య న్యూస్ : పర్వతగిరి మండలంలోని జిల్లా పరిషత్ సీఈవో శ్రీ రామ్ రెడ్డి మరియు సిపిఓ గోవిందరాజన్ అన్నారం గ్రామంలో నిర్వహిస్తున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను పరిశీలించారు. ఈ సందర్భంగా సర్వే నిర్వహిస్తున్న ఎన్యూమరేటర్లకు తగు సూచనలు చేశారు. ఎన్యూమరేటర్లు ప్రతి రోజూ 10 నుండి 15



ఇళ్లు సర్వే చేయాలని, ఎలాంటి తప్పులు లేకుండా వివరాలు నమోదు చేయాలని సూచించారు. ప్రతి ఒక్క ఇంటిని సర్వే చేయాలని ఆదేశించారు. అలాగే గౌరవ మండల ప్రత్యేకాధికారి శ్రీమతి నీరజ రావూర్ గ్రామంలో నిర్వహిస్తున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి శ్రీమతి నీరజ ఎంపీడీవో మాలోతు శంకర్ నాయక్ ఎంపీ ఓ పాక శ్రీనివాస్ , ఆయా గ్రామాల ఎన్యూమరేటర్లు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.



## వైభవంగా శివపార్వతుల శోభయాత్ర

ఆత్మకూరు నవంబర్ 09,(సూర్య న్యూస్):మండల కేంద్రం లోని పంచకూట మహాదేవ ఆలయం ప్రతిష్టాపన ఉత్సవాలు పూర్తయ్యాయి శనివారం గ్రామంలోని వీధులలో మహాదేవ స్వామి,పార్వతి దేవి విగ్రహాలను రథం పై ఉంచి శోభయాత్ర నిర్వహించారు. మహిళలు కోలాటాలతో నృత్యాలు చేశారు భక్తులు స్వామి వారికి మంగళ హారతులు ఇచ్చారు ప్రతిష్టాపన ఉత్సవాల విజయవంతానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి ఆలయ కమిటీ చైర్మన్ వంగాల బుచ్చిరెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు అర్చకులు,భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# మృతుల కుటుంబాలకు అండగా కాంగ్రెస్ పార్టీ



### యువజన రాష్ట్ర కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ధనసరి సూర్య

తాడ్వాయి నవంబర్ 09మేజర్ న్యూస్ సూర్య: మృతుల కుటుంబాలకు అండగా కాంగ్రెస్ పార్టీ ఉంటుందని రాష్ట్ర యువజన కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి దనసరి సూర్య అన్నారు. శనివారం ఆయన మండలంలోని బయ్యక్కపేట గ్రామానికి చెందిన చందా లక్ష్మి నారాయణ గత కొన్ని రోజుల క్రితం పొలానికి మందు పిచికారీ చేయగా అస్వస్థకు గురై మృతి చెందగా వారి దశదిన కర్మకు హాజరై వారి కుటుంబాన్ని పరామర్శించి,మృతుడి చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించి ఆర్థిక సాయం అందించి, మృతుడి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా అందించారు. ఈ కార్యక్రమంలో మేడారం ట్రస్ట్ బోర్డు చైర్మన్ అరేం లచ్చు పటేల్,తాడ్వాయి మాజీ సర్పంచ్ ఇర్ప సునీల్ దొర,యూత్ కాంగ్రెస్ ములుగు నియోజకవర్గ అధ్యక్షులు మారం సుమన్ రెడ్డి, సీతక్క యువసేన జిల్లా అధ్యక్షులు చర్ప రవీందర్, గ్రామ కమిటీ అధ్యక్షులు ఎలా శ్రీకాంత్,చర్ప స్వామి,కీసరి శ్రీను,సంధి రాజశేఖర్ రెడ్డి,వేణు గోపాల్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అరెస్ట్ ఖండిస్తున్నాం

**దళితులకు అండగా ఉంటే అరెస్ట్ చేస్తారా ?**

**చిత్తశుద్ధి ఉంటే దళిత బంధు రెండో విడత నిధులు విడుదల చేయాలి**

**దళిత బంధు సాధన సమితి మండల అధ్యక్షులు కోట ప్రమోద్**



గీసుగొండ నవంబర్ 9 మేజర్ న్యూస్ (సూర్య): హుజరాబాద్ ఎమ్మె ల్యే పాడి కౌశిక్ రెడ్డి మీద పోలీసుల దుశ్చర్యను ప్రభుత్వ తీరును తీ వ్రంగా ఖండిస్తున్నామని రాష్ట్ర దళిత బంధు సాధన సమితి గీసుగొండ మండల అధ్యక్షులు కోట ప్రమోద్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళిత బంధు లబ్ధిదారుల తరపున పోరాటం చేస్తూ వారికి అండగా నిలిచిన హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అరెస్టును రాష్ట్ర కమిటీ తరపున ఖండిస్తున్నమని,దళితుల కోసం పోరాడే నాయకుల పట్ల ప్రభుత్వం దుర్మార్గంగా వ్యవహరించడం సరికాదన్నా రు. శాంతియుతంగా దళిత బంధు లబ్ధిదారుల దరఖాస్తులు స్వీకరిం చడానికి వచ్చిన ఒక ఎమ్మెల్యేని పోలీసుల ద్వారా నిర్బంధించి భయపెట్టే ప్రయత్నం చేయడం దుర్మార్గం అని మండిపడ్డారు. కచ్చితంగా కౌశిక్ రెడ్డికి రాష్ట్రవ్యాప్తంగా ఉన్నటువంటి దళిత బంధు లబ్ధిదారులు అందరి పక్షాన అండగా ఉంటామని,దళితుల కోసం పోరాడే ఏ నాయకుడైన పార్టీలకు అతీతంగా కాపాడుకుంటాం అని పేర్కొన్నారు.ప్రభుత్వం దళితుల అభివృద్ధిపై చిత్తశుద్ధి ఉంటే దళిత బంధు రెండో విడత నిధులు విడుదల చేయాలి తప్ప కవ్వింపు చర్యలు పక్కకు పెట్టి ఇప్పటికైనా రెండవ విడత దళిత బంధు నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

## లయన్స్ క్లబ్ ఆద్వర్యం లో కస్తూర్బా విద్యార్థులకు శానిటరీ ప్యాడ్స్ పంపిణీ




పర్వతగిరి ( నవంబర్ 9) సూర్య న్యూస్ : పర్వతగిరి మండల కేంద్రం లోని కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయం విద్యార్థినులకు లయన్స్ క్లబ్ హన్మకొండ ట్రై సిటి క్లబ్ ఆద్వర్యం లో శానిటరీ ప్యాడ్స్ మరియు బీపి ఆపరేటర్, థర్మల్ స్క్రీనర్, వేయింగ్ మిషన్ ఉచితంగా పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా లయన్స్ క్లబ్ హన్మకొండ ట్రై సిటి క్లబ్ జిల్లా పీఆర్ఓ కటంగోరు రాంగోపాల్ రెడ్డి, జోనల్ చైర్మన్ గుండా వాసుదేవ్, పెట్లోజు సురేష్ బాబు ట్రై సిటి క్లబ్ ప్రెసిడెంట్ (రోళ్ళకల్ ప్రాథమికోన్నత పాఠశాల హెచ్ ఎం ) పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆడ పిల్లలు అన్ని రంగాల్లో ముందు ఉండాలని అన్నారు. విద్యార్థినులు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని ఎలాంటి సమస్యను అయిన మనసులో దాచుకోకుండా తమ టీచర్ల తో పంచుకోవాలని అన్నారు. విద్యార్థులందరూ కష్టపడి చదివి జీవితం లో ఉన్నత స్థాయిల్లో స్థిరపడాలని అన్నారు. ఈ కార్యక్రమం లో కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ నాజియా సల్మా, సీఆర్టి లు ఎం ఆర్ సి స్టాఫ్ గారె జయరాజ్, విద్యార్థినులు పాల్గొన్నారు.



# అర్ధరాత్రి అర్ధనారీశ్వరుని కన్నుల పండుగ కళ్యాణం

- మేళ తాళాలు నృత్యాలతో పల్లకి సేవ

- చరిత్ర చిరస్థాయిగా నిలిచే దేవాలయం నిర్మాణం చేశారు

- పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి

ఆత్మకూర్ నవంబర్ 09,(సూర్య న్యూస్): భారతదేశ చరిత్రలో పూర్తి రాతి కట్టడంతో పునర్నిర్మాణం చేసిన ఏకైక దేవాలయముగా పంచలింగాల శివాలయం నిలుస్తుందని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు. శనివారం హనుమకొండ జిల్లా ఆత్మకూర్ మండల కేంద్రంలో మూడు కోట్ల యాభై లక్షలతో పునర్నిర్మాణం పూర్తి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవ వేడుకలు చివరి రోజు పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అర్ధరాత్రి అర్ధనారీశ్వరుని కళ్యాణ మహోత్సవ వేడుకల్లో పాల్గొని విశేష పూజలు నిర్వహించిన అనంతరం దేవాలయాన్ని పరిశీలించి కళ్యాణ మహోత్సవ వేడుకల్లో ఆలయ పునర్నిర్మాణ కమిటీ బృందాన్ని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి పూలమాలలు వేసి శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ ఐదు సంవత్సరాల శ్రమకు భారతదేశ చరిత్రలోనే అద్భుతమైన దేవాలయాన్ని నిర్మాణం చేశారని కొనియాడారు. గణపతి శివ పార్వతులు, సుబ్రమణ్యేశ్వర స్వామి అనుగ్రహం ఉంటేనే ప్రజలందరూ అన్ని రంగాలలో రాణిస్తారని ఆయురారోగ్యాలతోటి అష్టైశ్వర్యాలు పాడిపంటలతో తులతూవుతారు అన్నారు. ఎమ్మెల్యే తో పాటు మండల పార్టీ అధ్యక్షులు కమలాపురం రమేష్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పరికరాల వాసు, రాష్ట్ర ఉత్తమ సర్పంచ్ అవార్డు గ్రహీత పర్వతగిరి రాజు, పరకాల నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మాదాసి శ్రీధర్, జిల్లా కాంగ్రెస్ నాయకులు రేవూరి రణధీర్ రెడ్డి, గుండెబోయిన శ్యామ్, మత్స్యశాఖ చైర్మన్ బయ్య తిరుపతి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు బరపట్ల కిరీటి, ఆలయ కమిటీ బృందం పాల్గొన్నారు. కళ్యాణ వేడుకల్లో ఖమ్మం ఎసిపి జూపల్లి శివరామయ్య, పరకాల ఏసిపి కిషోర్ కుమార్, ఆత్మకూరు ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి, సీఐ సంతోష్ కుమార్, ఎస్సై పరమేష్, పాల్గొన్నారు.



- సరస్వతి పీఠాధిపతి కి ఆత్మకూరు మండల ప్రజలు రుణపడి ఉంటారు

వరంగల్ భద్రకాళి రోడ్డులోని జ్ఞానసరస్వతి పీఠాధిపతి శ్రీ పవన్ కుమార్ శర్మ 2017లో పరిశీలించి కాకతీయుల కాలంలో నిర్మించిన పంచలింగాల శివాలయం భారతదేశంలోని అరుదైన దేవాలయంగా ఆయన అభివర్ణించారు. ఈ దేవాలయం పునర్నిర్మాణం చేస్తేనే ఆత్మకూరు అభివృద్ధి చెందుతుందని ఇక్కడి ప్రజలకు తెలిపారు. వారి ఆదేశాలనుసారం 2017, 2018, 2019 మూడు సంవత్సరాల పాటు శ్రీ పవన్ కుమార్ శర్మ పర్యవేక్షణలో ఉగాది పర్వదినం తరువాత మొదటి మాస శివరాత్రి రోజు శ్రీ శివపార్వతుల కళ్యాణ్ అంగరంగ వైభవంగా నిర్వహించారు. అదే వేదికపై శ్రీ పవన్ కుమార్ శర్మ మాట్లాడుతూ శివపార్వతుల అనుగ్రహం మీకు లభించింది దేవాలయం నిర్మాణం చేస్తే అందరూ సహకరిస్తారని సూచించారు. వారి ఆదేశాలను సార్ మొదలుపెట్టిన దేవాలయం నేడు మూడు కోట్ల 50 లక్షలు తో పునర్నిర్మాణం చేసుకొని పునర్ ప్రతిష్టాప మహోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించుకోవడం పుణ్యఫలమే వేద పండితులు అన్నారు.

- పునర్నిర్మాణానికి విరాళాలు ఇచ్చిన దాతలకు రుణపడి ఉంటాం..

శివపార్వతుల అనుగ్రహముతో కాకతీయులు నిర్మించిన దేవాలయాన్ని



చెక్కుచెదరకుండా పూర్తిస్థాయిలో రాతి కట్టడం నిర్మాణం చేసేందుకు సహకరించిన దాతలు అందరికీ, సహకరించిన ఏసీపీలు శ్రీనివాస, జూపల్లి శివరామయ్య, సీఐ మేకల రంజిత్ కుమార్, పున ప్రతిష్టాప మహోత్సవాలకు సహకరించిన సీఐ సంతోష్ కుమార్ ఎస్సై పరమేష్ లకు రుణపడి ఉంటామని ఆలయ కమిటీ బృందం పొగాకుల ప్రభాకర్ గౌడ్ అన్నారు.

- అంగరంగ వైభవంగా నాగబెల్లి తంతు, పల్లకి సేవ..

శ్రీ మహాదేవ స్వామి పంచలింగాల శివాలయంలో శనివారం ఉదయం పంచలింగాలకు వేద పండితుల చేత విశేష అభిషేకాలు, అర్చనలు నిర్వహించిన అనంతరం నాగబెల్లి తంతు తో పాటు మేళ తాళాలు, సన్నాయి వాయిద్యాలు,మహిళల కోలాటాలు,నృత్యాలతో హర హర మహాదేవ శంభో శంకర.. ఓం నమశ్శివాయ అంటూ శివనామ స్మరణతో భక్తులు ఎంతో భక్తి శ్రద్ధలతో పల్లకి సేవను నిర్వహిస్తున్నారు. ఈ ఉత్సవాలలో వేద పండితులు రవీంద్ర శర్మ, శరత్ శర్మ, శ్రవణ్ శర్మతోపాటు అధ్యక్షులు వంగాల బుచ్చిరెడ్డి, ఆలయ బృందం తోట రఘు, రేవూరి దేవేందర్ రెడ్డి, సిరిపురం సంపత్, బూర కిషోర్ గౌడ్, పొగాకుల ప్రభాకర్ గౌడ్, రేవూరి జయపాల్ రెడ్డి, వంగాల భగవాన్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు





## గణపురం పోలీస్ స్టేషన్ కు 15 సీసీ కెమెరాల వితరణ




గణపురం నవంబర్ 09 మేజర్ న్యూస్ సూర్య:గణపురం పోలీస్ స్టేషన్ కు కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ ఆలయ ధర్మకర్త గణపురం వాస్తవ్యులు వ్యాపార రీత్యా హైదరాబాద్ లో ఉంటున్న అట్లూరి పావన రాజ్యలక్ష్మి, వెంకటలక్ష్మినరసింహారావు దంపతులు రూ.40 వేల తో సీసీ కెమెరాలను స్థానిక ఎస్ఐ రేఖ అశోక్ కు అందజేశారు. అదేవిధంగా కోట గుళ్ళు ఆలయం కోసం రూ.8 వేల తో మూడు సీసీ కెమెరాలను ఆలయ కమిటీకి అందజేశారు. గణపురం గ్రామానికి 18 సీసీ కెమెరాలను అందజేసిన పావన రాజ్యలక్ష్మి, వెంకటలక్ష్మి నరసింహారావు దంపతులకు గ్రామస్థుల ప్రక్షాళన కోటగుళ్లు పరిరక్షణ కమిటీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపింది.

# పెద్దమ్మ తల్లి గుడి నిర్మాణానికి మాజీ వైస్ ఎంపీపీ సుధీర్ రెడి రూ. 2 లక్షల విరాళం

### తమ ఔదార్యాన్ని చాటుతున్న చల్లా దంపతులు

స్టేషన్ ఘనపూర్, నవంబర్ 9,మేజర్ న్యూస్(సూర్య):జనగామ జిల్లా తాటికొండ గ్రామంలోగత మూడు రోజుల నుంచి ముదిరాజ్ సంఘం నిర్వహించే శ్రీ శ్రీ శ్రీ పెద్దమ్మతల్లి దేవి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం కార్యక్రమానికి అలాగే గుడి నిర్మాణానికి గాను గ్రామ వాస్తవ్యులు గ్రామ మాజీ సర్పంచ్ చల్లా ఉమాదేవి, మాజీ వైస్ ఎంపీపీ చల్లా సుధీర్ రెడ్డి తమ వంతుగా ముదిరాజ్ సంఘానికి2లక్షల రూపాయలు విరాళంగా శనివారం అందజేశారు.అదేవిధంగా ఇటీవల జరిగిన రేణుక ఎల్లమ్మ జమాధాగ్ని మహాముని కల్యాణ ఉత్సవానికి కూడా చల్లా దంపతులు 50 వేలు విరాళంగా ఇవ్వడం జరిగింది.ఈ విధంగా గ్రామ ప్రజలకు నిస్వార్ధంగా సేవచేయలనే తలంపుతో గ్రామంలో కులమత విభేదం లేకుండా పార్టీలకతీతంగా ఆలయాల,మసీదుల కాంపౌండ్ వాల్ నిర్మాణానికి,గ్రామంలో మృతి చెందిన వారి కుటుంబాలకు ఆర్థిక సాయం అందిస్తూ చల్లా దంపతులు తమ ఔదార్యాన్ని చాటుతున్నారు.ఈ సందర్భంగా ముదిరాజ్ సంఘం తరపున మాజీ వైస్ ఎంపిని శాలువాతో సత్కరించి వారికి పెద్దమ్మ తల్లి దీవెనలు ఎల్లవేళలా ఉండాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం గుడి చైర్మన్ పండుగ నర్సయ్య, కుల సంఘం పెద్దమనిషి నీల వెంకట నర్సు,సాయిరెడ్డి బాలరాజు,సాయిరెడ్డి యాకయ్య, చొక్కం రాములు,



నారబోయిన వెంకటయ్య,రొయ్యల కనకయ్య, మావురపు రవి తదితరులు పాల్గొన్నారు.

## పిల్లలకు పోషక విలువలు కల ఆహారాన్ని అందించాలి

### సబ్ యూనిట్ ఆఫీసర్ వడ్డే బోయిన శ్రీనివాస్





మహబూబాబాద్ టౌన్,నవంబర్ 09, మేజర్ న్యూస్(సూర్య):శనివారం రజక సంఘ భవన వీధి అంగన్వాడి సెంటర్ నందు నిర్వహించిన వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమంలో పరిశీలించి ఈ సందర్భంగా సబ్ యూనిట్ ఆఫీసర్ శ్రీనివాస్ మాట్లాడుతూ పిల్లలను పరిశుభ్రంగా ఉంచాలని అలాగే పోషక విలువల తో కూడిన ఆహారాన్ని చక్కగా ఉడికించి పెట్టాలని ప్రతిరోజు పిల్లలకు గుడ్డు బాగా ఉడకబెట్టి పెట్టాలని తెలిపినారు అలాగే వ్యక్తిగత శుభ్రత పిల్లలకు అలవాటు చేయాలని కోరినారు అదేవిధంగా వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమంలో పరిశీలించి టీకాలు అందరికీ వేయాలని వేసే ముందు తల్లిదండ్రులకు చెప్పాలని అదేవిధంగా ఇంజక్షన్స్ పోలియో డ్రాప్స్ వేసిన అరగంట సేపు వారిని కూర్చోబెట్టి పరిశీలించి ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉన్నప్పుడు ఇంటికి పంపించాలని తెలియజేశారు అలాగే సెంటర్ ను పరిశీలించి శుభ్రతగా ఉంచాలని కోరడం జరిగినది.ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం లు ఉమారాణి మరియు అరుణ ఆశాలు పద్మ అంగన్వాడీ టీచర్ ఆయా తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా వెంకన్న జన్మదిన వేడుకలు

### - ఎమ్మెల్యేకు రుణపడి ఉంటా

### - భూక్య వెంకన్న



మరిపెడ,నవంబర్ 09,మేజర్ న్యూస్(సూర్య):ఎన్నో ఏళ్లుగా పార్టీలో ఉంటూ సేవలందించి తన కుటుంబాన్ని గుర్తించి మార్కెట్ కమిటీలో చోటు కల్పించిన కాంగ్రెస్ పార్టీకి, ప్రభుత్వ విప్,డోర్నకల్ ఎమ్మెల్యే రాంచంద్రునాయక్ కు కృతజ్ఞుడిగా ఉంటానని కాంగ్రెస్ నాయకుడు భూక్య వెంకన్న అన్నారు.శనివారం మండల కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో మరిపెడ అతిథిగృహంలో వెంకన్న జన్మదిన వేడుకలు ఏర్పాటు చేయగా ఆయన కేక్ కట్ చేసి ధన్యవాదాలు తెలిపారు.ఈ వేడుకకు ముఖ్యఅతిథిలుగా హాజరైనా మండల అధ్యక్షుడు పెండ్లి రఘువీరా రెడ్డి,పట్టణ అధ్యక్షుడు షేక్ తాజోద్దీన్ వెంకన్నకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం నాయకులు, కార్యకర్తలు వెంకన్నకు శుభాకాంక్షలు తెలిపి కేక్ తినిపించారు.జన్మదిన వేడుకలు కార్యకర్తల నడుమ కేక్ కట్ చేసి కోలాహలంగా జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గుగులోతు రవి, ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు అజ్మీర శ్రీను,సూరబోయిన ఉప్పలయ్య,కాంగ్రెస్ నాయకులు భూక్య కృష్ణ, తేజావత్ నెహ్రు,తేజావత్ భరత్,భూక్య వెంకన్న,గండి వీరభద్రం,గండి బుచ్చిమల్లు, మద్దోజు మురళి,ఎస్సీ సెల్ అధ్యక్షుడు బాష్పంగు రవికాంత్,జేసీబీ పాషా, తదితరులు పాల్గొన్నారు.

# ఎక్కడుంటే అక్కడే వివరాలు చెప్పొచ్చు

### రెవిన్యూ డివిజనల్ ఆఫీసర్ గణేష్

### మున్సిపల్ కమిషనర్ శాంతికుమార్

### స్వగ్రామానికి, సొంతింటికి వెళ్లాల్సిన అవసరం లేదు

### నేటి నుంచి కుటుంబ వ్యక్తిగత వివరాల సర్వే ప్రారంభం



తొర్రూర్ నవంబర్ 09 మేజర్ న్యూస్ (సూర్య ) రెండోదశ సమగ్ర కుటుంబ సర్వే శనివారం ప్రారంభం కానుందని రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ గణేష్ మున్సిపల్ కమిషనర్ శాంతికుమార్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుటుంబ వ్యక్తిగత వివరాలను గణకులు(ఎన్యూమరేటర్లు) సేకరిస్తారు. వృత్తి, వ్యాపార, ఉద్యోగాల కోసం స్వగ్రామంలోని ఇల్లు వదిలి... దూరప్రాంతాల్లోని పట్టణాలు, నగరాల్లో నివసించే వారికి రాష్ట్ర ప్రభుత్వం వెసులుబాటు కల్పించింది. ఒక కుటుంబం ప్రస్తుతం ఎక్కడ నివసిస్తుంటే అక్కడే గణకుల వద్ద తమ వివరాలను నమోదు చేయించుకునే అవకాశమిచ్చింది. ఆధార్ కార్డులో చిరునామా ఉన్న చోటికి, సొంతింటికి, స్వగ్రామానికి వెళితేనే కుటుంబ వివరాలు నమోదు చేస్తారనే అపోహ వద్దని రాష్ట్ర ప్రణాళికశాఖ సూచించింది. కుటుంబ సభ్యుల వ్యక్తిగత ఆధార్, సెల్ఫోన్ నంబర్లు, ప్రశ్నపత్రంలో అడిగిన వివరాలన్నీ తెలపాలి. ఆధార్, రేషన్కార్డు, పట్టాదారు పాసుపుస్తకం, బ్యాంకు పాసుపుస్తకం వంటివి అందుబాటులో ఉంచుకుంటే సర్వే కోసం వచ్చిన గణకులకు త్వరగా సమాచారం ఇవ్వవచ్చని అధికారులు తెలిపారు.లిఇంటి నంబరు, యజమాని పేర్ల నమోదు పూర్తి ఇంటి నంబరు, యజమాని పేరు నమోదు సర్వే ఈనెల 6 నుంచి 8 వరకు పూర్తిచేశారు. ఒక్కో గణకుడికి 150 నుంచి 175 ఇళ్ల దాకా కేటాయించడంతో వీటి నంబర్ల నమోదుకు బుధ, గురు, శుక్రవారాల వరకు ప్రభుత్వం సమయం ఇచ్చింది. అక్కడక్కడా కొన్ని ఇళ్లు మిగిలాయి. వాటి వివరాల నమోదు శనివారం పూర్తిచేస్తారు. వీటి ఆధారంగా ప్రతి ఇంటికీ వెళ్లి ప్రతి కుటుంబంలోని సభ్యులందరి సమగ్ర వివరాల నమోదును ఈనెల 20వ తారీకు వరకు పూర్తి చేయాలనే లక్ష్యాన్ని ప్రభుత్వం నిర్దేశించిందని అన్నారు. ఇప్పటికీ అన్ని వార్డులలో ప్రక్రియ వేగవంతం చేశామన్నారు మీ వార్డుకు వచ్చిన ఎన్యూమరేటర్స్ కూ సహకరించాలని వాళ్లు అడిగిన ప్రతిదీ అందుబాటులో ఉంచుకోవాలన్నారు.

# జోనల్ గేమ్స్ విజయవంతం చేయాలి



### - అన్ని శాఖల అధికారులు సహకరించాలి

### - ప్రారంభోత్సవానికి రాష్ట్ర డిప్యూటీ సీఎం భట్టి

### - మూడు విభాగాలుగా జరుగుతాయి

### - భద్రాద్రి జోనల్ జడ్వో స్వరూప

మరిపెడ,నవంబరు 09,మేజర్ న్యూస్(సూర్య):భద్రాద్రి 4వ జోన్ సోషల్ వెల్ఫేర్ సోసైటీ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ఆరు జిల్లాల జోనల్ గేమ్స్ ను విజయవంతం చేయాలని భద్రాద్రి జోనల్ జడ్వో స్వరూప కోరారు.శనివారం ఆమె మహబూబాబాద్ జిల్లా మరిపెడ మున్సిపల్ కేంద్రంలోని సోషల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాలలో గేమ్స్ నిర్వహణకు సంబంధించి షేడ్యూల్ ప్రకటించారు. అనంతరం స్టోర్స్ కు సంబంధించిన ఏర్పాట్లు, కమీటీలు,వసతుల గురించి అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ జోనల్ గేమ్స్ కు మహబూబాబాద్,భద్రాద్రి కొత్తగూడెం,ఖమ్మం, వరంగల్,హన్మకొండ ఐదు జిల్లాల్లోని 11 టీజీఎస్ డబ్ల్యూఆర్ గురుకుల పాఠశాలలకు చెందిన 935 బాల,బాలికలు ఈ గేమ్స్ లో పాల్గొననున్నట్లు తెలిపారు. క్రీడాకారులు,వారితో పాటు వచ్చిన స్టాఫ్ కు వసతులు కల్పించేందుకు ఐదు జిల్లాల్లోని గురుకుల పాఠశాలలకు చెందిన భోధన సిబ్బందితో కూడిన 15 కమిటీలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ఈ గేమ్స్ మూడు విభాగాల్లో అండర్ - 14,అండర్ -17, అండర్ - 19 జరుగుతాయని,ఇండోర్,ఔట్ డోర్,అథ్లెటిక్ క్రీడలు నిర్వహించనున్నట్లు ఆమె స్పష్టం చేశారు.గేమ్స్ ప్రారంభోత్సవంలో ముఖ్యఅతిథులుగా రాష్ట్ర డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క,ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డా. జాటోతు రాంచంద్రునాయక్, మానుకోట ఎంపీ పోరిక బలరాం నాయక్,సోషల్ వెల్ఫేర్ కార్యదర్శి అలుగు వర్షిణి,కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్,స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, హాజరుకానున్నట్లు తెలిపారు.ఈ సమాశంలో ప్రిన్సిపాల్ దయాకర్,వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు, భోధనా సిబ్బంది పి.శ్రీనివాసరావు,వి.రవి, వెంకటేశ్వరరావు,నరేందర్, తదితరులు పాల్గొన్నారు.



## జాతీయస్థాయి హాకీ క్రీడకు ఎంపికైన మైనార్టీ కళాశాల విద్యార్థి పిల్లల ఉమేష్







బయ్యారం నవంబర్ 07 మేజర్ న్యూస్ (సూర్య): ఇటీవల సంగారెడ్డి జిల్లాలో జరిగిన 68వ ఎస్ జి ఎఫ్ తెలంగాణ రాష్ట్ర స్థాయి హాకీ టోర్నమెంట్ అండర్ 17 విభాగంలో మన మహబూబాద్ జిల్లా, బయ్యారం మండలం కొత్తపేట గ్రామానికి చెందిన పిల్లల ఉమేష్ జాతీయ స్థాయికి ఎంపిక అయ్యాడు. ఈనెల నవంబర్ 22 నుంచి 27 తేదీలలో హరియానలో జరగబోయే జాతీయ స్థాయి టోర్నమెంట్లో పాల్గొనబోతున్న సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ఎండి రహీమ్ హుస్సేన్ హర్షం వ్యక్తం చేస్తూ విద్యార్థి ఉమేష్ ను మరియు పిడి రవీందర్ ను ఘనంగా సత్కరించారు. చదువుతోపాటు క్రీడలలో కూడా రాణిస్తే భవిష్యత్తులో మంచి ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో బోధన , బోధ నేతర సిబ్బంది పాల్గొన్నారు..

# ఎన్యుమరేటర్స్ కి సహకరించాలి




**మండల పరిషత్ అభివృద్ధి అధికారి సిహెచ్ నర్సింగరావు**

తొర్రూర్ నవంబర్ 09 మేజర్ న్యూస్ (సూర్య) తొర్రూర్ మండలం లోని అన్ని గ్రామాలప్రజలు ఎన్యూమరేటెర్స్ కు సహకరించాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి సిహెచ్ నరసింగరావు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వగ్రామానికి, సొంతింటికి వెళ్లాల్సిన అవసరం లేదన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుటుంబ వ్యక్తిగత వివరాలను గణకులు(ఎన్యూమరేటర్లు) సేకరిస్తారు. వృత్తి, వ్యాపార, ఉద్యోగాల కోసం స్వగ్రామంలోని ఇల్లు వదిలి... దూరప్రాంతాల్లోని పట్టణాలు, నగరాల్లో నివసించే వారికి రాష్ట్ర ప్రభుత్వం వెసులుబాటు కల్పించింది. ఒక కుటుంబం ప్రస్తుతం ఎక్కడ నివసిస్తుంటే అక్కడే గణకుల వద్ద తమ వివరాలను నమోదు చేయించుకునే,అవకాశమిచ్చింది. ఆధార్ కార్డులో చిరునామా ఉన్న చోటికి, సొంతింటికి, స్వగ్రామానికి వెళితేనే కుటుంబ వివరాలు నమోదు చేస్తారనే అపోహ వద్దని రాష్ట్ర ప్రణాళికశాఖ సూచించింది. కుటుంబ సభ్యుల వ్యక్తిగత ఆధార్, సెల్‌ఫోన్ నంబర్లు, ప్రశ్నపత్రంలో అడిగిన వివరాలన్నీ తెలపాలి. ఆధార్, రేషన్‌కార్డు, పట్టాదారు పాసుపుస్తకం, బ్యాంకు పాసుపుస్తకం వంటివి అందుబాటులో ఉంచుకుంటే సర్వే కోసం వచ్చిన గణకులకు త్వరగా సమాచారం ఇవ్వవచ్చని అధికారులు తెలిపారు.ఇంటి నంబరు, యజమాని పేర్ల నమోదు పూర్తిజరిగింది అని అన్నారు.ఇంటి నంబరు, యజమాని పేరు నమోదు సర్వే ఈనెల 6 నుంచి 8 వరకు పూర్తిచేశారు. ఒక్కో గణకుడికి 150 నుంచి 175 ఇళ్ల దాకా కేటాయించడంతో వీటి నంబర్ల నమోదుకు బుధ, గురు, శుక్రవారాల వరకు ప్రభుత్వం సమయం ఇచ్చింది. అక్కడక్కడా కొన్ని ఇళ్లు మిగిలాయి. వాటి వివరాల నమోదు శనివారం పూర్తిచేస్తారు. ఖానాపురం సర్వే యందు పాల్గొని ఎనిమరేటర్స్ కి దిశ నిర్దేశం చేశారు.వీటి ఆధారంగా ప్రతి ఇంటికీ వెళ్లి ప్రతి కుటుంబంలోని సభ్యులందరి సమగ్ర వివరాల నమోదును ఈనెల 20వ తారీకు వరకు పూర్తి చేయాలనే లక్ష్యాన్ని ప్రభుత్వం నిర్దేశించిందని అన్నారు. ఇప్పటికీ అన్ని వార్డులలో ప్రక్రియ వేగవంతం చేశామన్నారు మీ ఊరికి వచ్చిన ఎన్యూమరేటర్స్ కూ సహకరించాలని వాళ్లు అడిగిన ప్రతిదీ అందుబాటులో ఉంచుకోవాలన్నారు.

# సమగ్ర సర్వేకు సహకరించాలి



**- మండల శ్రేణులు కలిసి పని చేయాలి**

**- అధికారులతో సమన్వయం చేసుకోవాలి**

**- కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పెండ్లి రఘువీరా రెడ్డి**

మరిపెడ,నవంబర్ 09,మేజర్ న్యూస్(సూర్య):తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వేకు అన్ని వర్గాల వారు సహకరిచాలని కాంగ్రెస్ పార్టీ మరిపెడ మండల అధ్యక్షుడు పెండ్లి రఘువీరా రెడ్డి పిలుపునిచ్చారు.శనివారం ఆయన మరిపెడ మండల కేంద్రంలోని ఆర్ అండ్ బీ అతిథి గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ సమగ్ర సర్వేతో సకల జనులకు మేలు జరుగుతుందని,పేద బడుగు బలహీన వర్గాలకు తోడ్పాటునందించేందకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు.గ్రామాల్లో ఎన్యూమరేటర్లు నమోదుకు వచ్చిన సమయంలో కాంగ్రెస్ శ్రేణులు వారికి అన్ని విధాల సహకరించాన్నారు. అధికారులతో ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకుంటు గ్రామాల్లో ఉన్న ప్రజలతో పాటుగా,పట్టణాలకు వలస వెళ్లిన వారి సమగ్ర కుటుంబ సర్వే వివరాలు కూడా ఎన్యుమరేటర్లకు అందించే విధంగా కృషి చేయాలన్నారు. అదే విధంగా అధికారులు సైతం సర్వేను పకడ్బంధీగా నిర్వహించాలన్నారు.సర్వే వివరాలతో రాష్ట్ర వ్యాప్తంగా నిజమైన అర్హులకు లబ్ధి చేకూరనుందని, నియోజకవర్గంలో పేదలకు చేయూతనిచ్చేందు ప్రజా నేత,ప్రభుత్వ విప్,డోర్నకల్ ఎమ్మెల్యే డా. రాంచంద్రునాయక్ అహర్నిషలు కృషి చేస్తున్నారన్నారు.ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గుగులోతు రవి, జిల్లా మైనార్టీ నాయకులు షేక్ అఫ్జల్,ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు అజ్మీర శ్రీను, కాంగ్రెస్ నాయకులు తేజావత్ నెహ్రు,తేజావత్ భరత్, భూక్య వెంకన్న,గండి వీరభద్రం,గండి బుచ్చిమల్లు, తదితరులు పాల్గొన్నారు

# రైతు రుణమాఫీ లో వైఫల్యం చెందిన ప్రభుత్వం పేదల జోలికొస్తే ఉపేక్షించేది లేదు




**- సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రే బిక్షపతి**

శాయంపేట, నవంబర్ 9, ( సూర్య న్యూస్) : కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేస్తామని చెప్పి విఫలమైందని, రుణమాఫీ పథకంలో కొంతమంది రైతులకే లబ్ధి చేకూరిందని, పథకం అమలులో ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందని సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి ప్రభుత్వాన్ని విమర్శించారు. మండల కేంద్రంలో శనివారం పార్టీ మండల కార్యదర్శి బత్తిని సదానందం అధ్యక్షతన ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించగా ముఖ్యఅతిథిగా బిక్షపతి పాల్గొని మాట్లాడారు. పార్టీ ఆవిర్భవించి వందేళ్లు పూర్తవుతున్నందున డిసెంబర్ 30 నుండి 2026 డిసెంబర్ వరకు పార్టీ పోరాట చరిత్రను, ఉద్యమాలను గ్రామ గ్రామాన పార్టీ విస్తరణకు సమావేశాలు, సదస్సులు నిర్వహిస్తామని తెలిపారు. పెద్దకొడపాక రెవెన్యూ శివారులోని ప్రభుత్వ భూమిలో నిరుపేదలకు గుడిసెలు వేయించామని, ఎమ్మెల్యే జి ఎస్ ఆర్ గుర్తించి అర్హులందరికీ ఇళ్ల స్థలాలు, పక్కా ఇండ్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టడంలో తమ పార్టీ పాత్ర ఉందని, ప్రభుత్వం రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని, గన్ని సంచుల కొరత లేకుండా చూడాలని, ధాన్యాన్ని ఎప్పటికప్పుడు కొనుగోలు చేయాలని కోరారు. కేంద్రంలో ఎన్డీఏ ప్రభుత్వం అధికారం చేపట్టిన 100 రోజుల్లో నిత్యవసర వస్తువులు ధరలు తగ్గిస్తామని మూడోసారి అధికారం చేపట్టిన, ధరల నియంత్రణలో వైఫల్యం చెందిందన్నారు. విజిలెన్స్ అధికారులతో బ్లాక్ మార్కెట్ వ్యాపారులపై దాడులు చేసి చర్యలు తీసుకొని, నిత్యవసర వస్తువుల ధరలు తగ్గించాలని డిమాండ్ చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో వార్డు సభ్యులు మొదలుకొని ఎంపిటిసి, సర్పంచి, జడ్పిటిసి, సొసైటీ చైర్మన్ లుగా కార్మికుల ఉద్యమ చరిత్ర ఉన్న పార్టీగా పోటీ చేస్తామని, ప్రజలు ఆదరించి గెలిపించాలని కోరారు. హైడ్రాలో ఉన్నత వర్గాల కబ్జాలపై చర్యలు తీసుకోవాలని, పేదల ఇండ్ల జోలికి వస్తే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. ఎమ్మెల్యే సాంబశివరావు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా సహాయ కార్యదర్శి తోట బిక్షపతి, మండల సహాయ కార్యదర్శి అనుకారి అశోక్, కార్యకర్తలు పాల్గొన్నారు.

# 108లో ఉద్యోగ అవకాశాలు



మహబూబాబాద్,నవంబర్09, మేజర్ న్యూస్ (సూర్య)ఈఎంఆర్ఐ 108 అంబులెన్స్ వాహనాల్లో ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నట్లు ఉమ్మడి ఖమ్మం జిల్లా 108 ప్రోగ్రాం మేనేజర్ భూమా నాగేందర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 11వ తేదీన మహబూబాబాద్ జిల్లాలోని ఆర్టీఏ కార్యాలయ సమీపంలో గల 108 కార్యాలయంలో ఉదయం పది గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ పోస్టులకు బీఎస్సి లైఫ్ సైన్స్, బీఎస్సి నర్సింగ్, డిఎంఎల్టీ, జీఎన్ఎమ్, ఏఎన్ఎమ్ చేసి ఉన్న 30 ఏళ్ల లోపు వయస్సు వారు అర్హులని తెలిపారు. ఉద్యోగం సాధించిన అభ్యర్థులు రాష్ట్రంలో ఎక్కడైనా విధులు నిర్వహించడానికి సిద్ధంగా ఉండాలని కోరారు. ఆసక్తి గల అభ్యర్థులు వారి ఒరిజినల్ సర్టిఫికెట్లు, జిరాక్స్ సెట్ తో ఇంటర్వ్యూ లకు రావాలని ఆయన సూచించారు. మరింత సమాచారం కొరకు 9100799166 నంబర్ కు సంప్రదించాలని కోరారు.

## అయోడైజుడు సాల్ట్ మరియు థైరాయిడ్ అవగాహన లయన్స్ క్లబ్ ఆఫ్ పెద్ద వంగర




పెద్దవంగర, నవంబర్9 సూర్య న్యూస్ కస్తూరిబా పాఠశాల చిన్న వంగర మహిళలు అయోడైజుడు సాల్ట్ పై అవగాహన కలిగి ఉండాలి. ఎదునూరి శ్రీనివాస్ అధ్యక్షులు లయన్స్ క్లబ్ పెద్దవంగర అధ్యక్షతన జరిగిన అయోడైజ్డ్ సాల్ట్ అండ్ థైరాయిడ్ అవగాహన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన డాక్టర్ కె మానస మెడికల్ ఆఫీసర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తొరూరు మాట్లాడుతూ మహిళలు ముఖ్యంగా అయోడైజ్డ్ సాల్ట్ వినియోగం పై ఉపయోగాలు ప్రయోజనాలు, గురించి పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కల్పించినారు.డబ్ల్యూహెచ్ఓ నిబంధన లోబడి ప్రతి ఒక్కరూ తగిన మోతాదులో మాత్రమే ప్రతిరోజు ఉప్పును వినియోగించుకోవాలని ఎక్కువ మోతాదులో వినియోగించినట్లయితే ముఖ్యంగా అధిక రక్త పీడనం జీర్ణశయ క్యాన్సర్ మూత్రపిండాల పనితీరు వంటి జబ్బులు రావడానికి అవకాశం ఉంటుందని ప్రతి ఒక్కరూ కూడా వండి దించిన తర్వాతనే ఉప్పు కూరలో వేయాలని ఆకుకూరలను, కాయగూరలు ఎక్కువ వినియోగించుకున్నట్లయితే ఆరోగ్యవంతంగా ఉంటారని గాయిటర్ వ్యాధి తదితర విషయాలు వివరించినారు. ఈ కార్యక్రమంలో కస్తూర్బా స్కూలు ప్రిన్సిపాల్ స్రవంతి లయన్స్ క్లబ్ ఆఫ్ పెద్ద వంగర జనరల్ సెక్రెటరీ ఎదునూరి రేణుక కోశాధికారి రాపోలు శ్రీనివాస్ పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో కొనసాగుతున్న సర్వే



శాయంపేట, నవంబర్ 9, ( సూర్య న్యూస్) మండల పరిధిలోని 24 గ్రామాలలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టా త్మకంగా చేపడుతున్న సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ మరి యు కుల గణన సర్వేను శనివారం ఎన్యుమరేటర్లు ఇంటింటికి వెళ్లి సర్వే చేపట్టారు. సర్వేను ఎంపీఎస్ఓ ప్రవీణ్ కుమార్, ఎంపీడీవో ఫణీచంద్ర, ఎంపీఓ రంజిత్ కుమార్, ఏఓ గంగా జమున పర్యవేక్షించారు. ఎన్యుమరేటర్లు ప్రతి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యుల పూర్తి సమాచారాన్ని సేకరించారు.

# సమగ్ర కుటుంబ కుల గణన సర్వేను పరిశీలించిన ఆర్డీఓ నారాయణ, ఎంపీడీవో ఆంజనేయులు





పరకాల రూరల్ నవంబర్ 9 మేజర్ న్యూస్: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర కుటుంబ కుల గణన సర్వే ఆరవ తేదీ నుండి ప్రారంభం కావడం జరిగింది. శనివారం పరకాల మండలం మలకపేట మరియు నాగారం గ్రామాలలో పరకాల రెవెన్యూ డివిజన్ అధికారి నారాయణ.మండల అభివృద్ధి అధికారి పెద్ది ఆంజనేయులు.మండల పంచాయతీ అధికారి భాస్కర్ . ఏ ఎస్ ఓ కుమారస్వామి.సమగ్ర కుటుంబ సర్వేను పరిశీలించారు. అనంతరం సర్వే అధికారులకు తగు సూచనలు ఇచ్చారు. సర్వే తప్పుడు తడకలు లేకుండా సర్వే చేయాలని ఇంటి యజమానులు సహకరించేలా వారికి అవగాహన కల్పించాలని తెలియజేశారు. ప్రతి ఒక్కరూ సర్వే నిర్వహిస్తూ ఎప్పటికప్పుడు నివేదిక సంబంధిత అధికారులకు అందజేయాలని తెలిపారు. సర్వే అధికారులు సూపర్వైజర్లకు సహకరించాలని తెలియజేశారు. ప్రతిరోజు 15 ఫామ్స్ ఇంటింటి సమగ్ర సర్వే నిర్వహించాలని లేనియెడలో వారిపై ఉన్నతాధికారులకు నివేదిక పంపించడం జరుగుతుందని ప్రతి ఒక్కరు గమనించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్వే అధికారులు మరియు సూపర్వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

# రైతన్న పండించిన ప్రతి వరి ధాన్యం గింజ ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది



## ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో అమ్మితేనే రైతుల ధాన్యానికి మద్దతు ధర

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే రేవూరి

పరకాల రూరల్ నవంబర్ 9 మేజర్ న్యూస్:పరకాల మండలం వెల్లంపల్లి గ్రామంలో శనివారం ఓ డి సి ఎం ఎస్ ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్ర ప్రారంభోత్సవ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి హాజరై వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.రైతులు దళారులను ఆశ్రయించి మోసపోవద్దని, కొనుగోలుకేంద్రాల్లోనే ధాన్యం విక్రయించి మద్దతు ధర పొందాలని కోరారు.రైతులు పండించిన ప్రతీ ధాన్యం గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందన్నారు. రైతు సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని తెలిపారు.ఏ గ్రేడ్‌కు రూ. 2320, కామన్ రకానికి రూ.2300 ధర చెల్లిస్తుందని, రైతులు దళారులను ఆశ్రయించి మోసపోవద్దని సూచించారు.సన్న రకం ధాన్యానికి రూ.500 బోనస్ అందిస్తున్నట్లు ప్రభుత్వం నిర్ణయించిన ప్రకారం 17% మాయుచర్ ఉండాలి అని అన్నారు.

నిబంధనల మేరకు తేమ శాతం వచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి మిల్లులకు తరలించాలని, లారీలలో మిల్లుల కు తరలించిన ధాన్యాన్ని అన్లోడ్ చేసే దగ్గర జాప్యం జరగకుండా చూడాలనీ సూచించారు.కేవలం ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలో మాత్రమే సన్నధాన్యానికి బోనస్ లభిస్తుందన్నారు. రైస్ మిల్లులో విక్రయాలకు బోనస్ వర్తించదని ప్రతి ఒక్క రైతుకు ఈ విషయంపై అవగాహన కల్పించాలని సూచించారు.ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో మౌలికసదుపాయాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. రవాణ, హమాలీలు, గోనె సంచుల కొరత రాకుండా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో నారాయణ మండల తహసిల్దార్ ఏవి భాస్కర్. పరకాల వ్యవసాయ మార్కెట్ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కట్కూరి దేవేందర్ రెడ్డి. పరకాల మాజీ ఎంపీపీ స్వర్ణలత .కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మరియు సంబంధిత అధికారులు పలువురు ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# జనగామ గురుకుల విద్యాలయం (బాలుర) పేరెంట్స్ కమిటీ చైర్మన్ గా భాషిపాక ఎల్లేష్






## విద్యార్థుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

జనగామ నవంబర్ 09 (మేజర్ న్యూస్ సూర్య):జనగామ జిల్లా కేంద్రంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల విద్యాలయంలో శనివారం ప్రిన్సిపాల్ శ్రీనివాస రావు ఆధ్వర్యంలో పేరెంట్స్ - టీచర్స్ సమావేశం నిర్వహించి నూతన పేరెంట్స్ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ ఎన్నికలో చైర్మన్ గా భాషిపాక ఎల్లేష్, వైస్ చైర్మన్ జి. నరేష్, జనరల్ సెక్రటరీ ఎల్. రమేష్, జాయింట్ సెక్రటరీ శారద కమిటీ సభ్యులు సిహెచ్ ఎల్లయ్య, మంజుల లు ఏకగ్రీవముగా ఎన్నుకోబడ్డారు. అనంతరం అధ్యక్షుడు భాషిపాక ఎల్లేష్ మాట్లాడుతూ నా ఎన్నికకు సహకరించిన పేరెంట్స్ కమిటీ సభ్యులకు, విద్యార్థుల తల్లిదండ్రులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. పాఠశాల అభివృద్ధికి తోడ్పడుతానని, పాఠశాలలోని విద్యార్థులకు ఏ సమస్య వచ్చినా పేరెంట్స్ కమిటీ సమన్వయంతో సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని అన్నారు. నాతోటి విద్యార్థుల తల్లిదండ్రులకి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. పిల్లల చదువు పట్ల, పరిసరాల పరిశుభ్రత వారం వారం తెలుసుకొని పిల్లల విద్యాభివృద్ధి కోసం శ్రద్ధ తీసుకొని వారి సమస్యలు తెలుసుకుని పాఠశాల అభివృద్ధి కోసం పోరాడతానని వారు తెలిపారు. అనంతరం జోనల్ మీట్ కు వెళ్లే విద్యార్థులకు ఆల్ ది బెస్ట్ తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ రవీందర్, అధ్యాపకులు జైన్ అశోక్ సుభాషిణి విద్యార్థుల తల్లిదండ్రులు, బోధన అధ్యాపకులు, హాస్టల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సమగ్ర కుటుంబ సర్వేకు గ్రామస్తులు సహకరించాలి

## కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శిమలహల్ రావు

పరకాల రూరల్ నవంబర్ 9 మేజర్ న్యూస్:తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న కుల గణన కుటుంబ సర్వే కు గ్రామస్తులు సహకరించాలని నడి కూడ కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి మలహల్ రావు అన్నారు . శనివారం నడి కూడ మండలం కేంద్రం లోని పరకాల గొల్లపల్లి లో సామాజిక, ఆర్థిక, విద్య ఉపాధి ,రాజకీయ మరియు కుల సర్వేను నడికూడ మండల ప్రధాన కార్యదర్శి డాక్టర్ కుడ్ల మలహళ్ రావు ఆధ్వర్యంలో సర్వే అధికారి నీరటి రాములు 66వ బ్లాకులో గొల్లపల్లిలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నడికుడ గ్రామ పార్టీ అధ్యక్షుడు తాళ్ల నవీన్ ముదిరాజ్, మండల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అప్పం



కుమారస్వామి, గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి జీల శ్రీనివాస్, ఇంద్రమ్మ కమిటీ సభ్యులు జీల కుమారస్వామి, రావుల సురేష్ ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది ఈ కార్యక్రమాన్ని గ్రామ ప్రజలు అందరు సహకరించి విజయవంతం చేయాలని సూచించారు.

## పాలకులు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేఖ విధానాలపై పోరాడుదాం

### సిపిఐ ఎంఎల్ న్యూడె మోక్రసీ సబ్ డివిజన్ కమిటీ కార్యదర్శి. ఇడం పాక శ్రీశైలం





కొత్తగూడ, నవంబర్ 09 మేజర్ న్యూస్ (సూర్య)నవంబర్ 01నుండి 09 వరకు జరుగుతున్న అమరవీరు ల సంస్మరణ వారోత్సవాల లో భాగంగా శుక్రవారం రాత్రి దుర్గారం,లో అమ రుడుసిద్ధబోయిన పాప య్య, స్తూపం పై సిద్ధబో యిన శ్రీను జండా ఆవిష్క రణ చేయడం జరిగింది. ఎదుళ్లపల్లి లో అమరులు బండారి రామ్మూర్తి, జిను కల ఐలయ్య, పోర్ల బయ న్నల స్థూపాలపై పార్టీ ఎస్ డి ఎల్ సి నాయకుడు గజ్జి సోమన్న జెండాలు ఎగర వేసి సోమన్న అధ్యక్షతన మీటింగు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఇడంపాక శ్రీశైలం ఎస్ డి ఎల్ సి కార్యదర్శి మాట్లా డుతూ..భారత విప్లవ ఉద్యమంలో అసమాన త్యాగాలు చేసి ప్రాణాల ర్పించిన వీరుల ఆశయ సాధనకై నేడు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజలంతా ఐక్యంగా ఉద్యమించాలని వారు అన్నారు. అమర వీరుల సభలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ దుర్గారం మాజీ సర్పంచ్ నరేష్, సారంగపాణి, సారయ్య, వెంకన్న, శ్రీను,బండారి రాజు, జినుకల కొమురయ్య, జినుకల మహేష్, మోకాళ్ళ శ్రీను, సోమక్క, కోమల, అశ్విని పాల్గొన్నారు.

## బెల్టు షాపులపై పోలీసుల మెరుపు దాడి

### అక్రమ మద్యం సీజ్ నిర్వాహకులపై కేసు నమోదు

రఘునాథపల్లి నవంబర్ 9 మేజర్ న్యూస్ సూర్య:-మండల కేంద్రంలోని రామన్నగూడెంలో ఎటువంటి అనుమతులు లేకుండా బెల్టు షాపు నిర్వహిస్తున్న వారిపై పోలీసులు మెరుపుదాడి చేశారు. శనివారం నమ్మదగిన సమాచారం మేరకు ఏఎస్ఐ కట్టమల్లు ఆధ్వర్యంలో రామన్నగూడెం లో బెల్ట్ షాప్ నిర్వహిస్తున్న వారిపై దాడి చేయగా 52 లీటర్ల మద్యం విలువ 55630 రూపాయలు గలదానిని సీజ్ చేసి నిర్వాహకులపై కేసు నమోదు చేస్తున్నట్లు ఎస్సై నరేష్ తెలిపారు. ఈ సందర్భంగా గ్రామాలలో ఎవరైనా అక్రమంగా బెల్ట్ షాపులను నిర్వహిస్తున్నట్లు తెలిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ప్రజలను ఎస్ఐ నరేష్ కోరారు.

# మాభూమి ఇప్పించి న్యాయంచేయండి

### రక్షణ కల్పించాలని పోలీసు లను వేడుకుంటున్న రైతులు



శాయంపేట, నవంబర్ 9, ( సూర్య న్యూస్ ) : 1996లో జక్కిరెడ్డి వద్ద 30 గుంటల భూమి కొనుగోలు చేశామని, కొనుగోలు చేసిన భూమికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జారీచేసిన పట్టా పాస్ పుస్తకం ఉందని, రైతుబంధు కూడా వస్తుందని, కాస్తులో కూడా తామే ఉన్నామని, అయినప్పటికీ మరో రైతు మమ్మల్ని ఇబ్బందులకు గురి చేస్తూ భూమి చుట్టూ సిమెంటు పోల్స్ పాతాడని, మా భూమి మాకు ఇప్పించి న్యాయం చేయాలని రైతు చిట్టిరెడ్డి రమాదేవి రాజిరెడ్డిలు అధికారులను వేడుకుంటున్నారు. మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో శనివారం వారు విలేకరులతో మాట్లాడుతూ పత్తిపాక గ్రామ శివారులోని సర్వేనెంబర్ 532/బి లో 30 గుంటల భూమిని 1996 ఏప్రిల్ 18న చిట్టిరెడ్డి జక్కిరెడ్డి వద్ద నుండి గుంటకు 550 చొప్పున 30 గుంటలకు 16,500 చెల్లించి కొనుగోలు చేశామని, సాదా బైనామా లో రమాదేవి పేరు మీద 2010 జూన్ 15 న పట్టా పాస్ పుస్తకం తీసుకున్నామని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 2018 మే 16 న పట్టా పాస్ పుస్తకం జారీ చేసిందని అన్నారు. ఈ భూమి పై రైతుబంధు కూడా తీసుకుంటున్నట్లు, కాస్తు లో కూడా తామే ఉన్నట్టు తెలిపారు. అదే గ్రామానికి చెందిన రజనీకర్ రెడ్డి మా భూమి మీదకు వచ్చి దౌర్జన్యంగా మమ్మల్ని ఇబ్బందులకు గురి చేస్తున్నారని, దీంతో తహసిల్దార్, ఆర్డీవో, జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఇటీవల భూమిలో సిమెంట్ పోల్స్ వేయడంతో కులగొట్టినట్లు తెలిపారు. ఇదే విషయమై స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. అతనితో తమకు ప్రాణభయం ఉందని మా భూమి మాకు అప్పగించి న్యాయం చేయాలని బాధిత రైతు వేడుకున్నారు.

## శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో అల్పాహార ప్రసాద వితరణ పంపిణీ



### కార్తీక మాసం ప్రారంభమైన సందర్భంగా ఆలయంలో పోటెత్తిన భక్తజనం గోవింద నామ స్మరణతో మారు మ్రోగిన ఆలయ అంతర్ ప్రవేశం ప్రాధాన్యతను సంతరించుకున్న గో పూజ, గో ప్రదక్షిణలు

తొర్రూర్,నవంబర్9 మేజర్న్యూస్ (సూర్య )తొర్రూర్ పట్టణ కేంద్రంలోని కంటాయపాలెం రోడ్డులో గల స్థానిక శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో కార్తీక మాసం ప్రారంభమైన సందర్భంగా భక్తజనం పోటెత్తింది. ఆలయ అంతర్ ప్రవేశము అంతా గోవింద నామ స్మరణతో మారు మ్రోగింది. గోపూజ ప్రదక్షిణ ఒంటి కార్యక్రమాలు కొనసాగాయి. ఈ సందర్భంగా తొర్రూర్ వికాస తరంగిణి శాఖ ఆధ్వర్యంలో ప్రతి శనివారం నిర్వహించే శాశ్వత శనివార అల్పాహార ప్రసాద కైంకర్యా సేవలో భాగంగా ఈ శనివారం తొర్రూరు పట్టణ వ్యాపార ప్రముఖులు శ్రీ రమణ మెడికల్ షాపు యజమాని నాళ్ళ కృష్ణమూర్తి అనసూయ దంపతులు ఆలయానికి వచ్చిన భక్తులకు అల్పాహార ప్రసాద వితరణ పంపిణీ చేశారు. అనంతరం ఆరుట్ల శ్రీకాంతాచార్యులు వీరి గోత్రనామాలతో అర్చన చేసి ఈ దంపతులకు శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆశీస్సులు అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ వ్యవస్థాపకులు డాక్టర్ కుందూర్ గీతా రాజేందర్ రెడ్డి దంపతులు ఈ శనివారం అల్పాహార ప్రసాద వితరణ పంపిణీ కార్యక్రమాన్ని చేసి దాతగా వ్యవహరించిన నాళ్ల కృష్ణమూర్తి అనసూయ దంపతులను అభినందించారు. ఈ కార్యక్రమంలో తొర్రూరు పట్టణ వ్యాపార ప్రముఖులు బోనగిరి శంకర్, ప్రతాపని వెంకటేశ్వర్లు, చలువాది సత్యనారాయణ, రామ ఉపేందర్, తమ్మి రమేష్, చిదిరాల నవీన్ కుమార్, వేద వెంకటేశ్వర్లు, మణికంఠ శ్రీనివాస్, గుమ్మడవెల్లి మధు, వల్లపు మధు, వేంశెట్టి జగదీష్, పెరుమాండ్ల రమేష్, గుమ్మడవెల్లి రమేష్, మా శెట్టి రమేష్, మా శెట్టి చంద్రయ్య, ఆర్ సి చంద్రమౌళి, దొడ్డ శ్రీనివాస్, ఎన్ ఎన్ రెడ్డి, బిజ్జాల సంపత్, విలేకరులు ఇమ్మడి రాంబాబు, నాల్లం శ్రీనివాస్, చౌడవరపు రాము తదితర భక్తులు పాల్గొని తీర్థ ప్రసాదాలను స్వీకరించి స్వామివారి కృపకు పాత్రులయ్యారు.

## పెండింగ్ లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ స్కాలర్షిప్ బకాయిలను తక్షణమే విడుదల చేయాలి

### కాకతీయ యూనివర్సిటీ అభివృద్ధి కోసం 1000 కోట్లు కేటాయించాలి ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎల్ మూర్తి



హనుమకొండ నవంబర్09, సూర్య న్యూస్ పెండింగ్ లో ఉన్న ఫీజురీయింబర్స్మెంట్, స్కాలర్షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని, కాకతీయ యూనివర్సిటీ అభివృద్ధి కోసం 1000 కోట్లు కేటాయించాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎల్ మూర్తి డిమాండ్ చేశారు. శనివారం హనుమకొండ జిల్లా కమిటీ సమావేశం స్థానిక రామ్ నగర్ కార్యాలయంలో నిర్వహించారు. సమావేశానికి జిల్లా అధ్యక్షులు స్టాలిన్ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు, ఓయూ పరిశోధక విద్యార్థి ఆర్ఎల్ మూర్తి హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం పేరు మీద రేవంత్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 11 నెలలు అవుతున్న విద్యారంగ సమస్యలు పరిష్కారం కాలేదని అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ పరిపాలనలో ధ్వంసమైన విద్యా రంగాన్ని రేవంత్ రెడ్డి ప్రభుత్వం పరిరక్షించే చర్యలు కనబడుట లేవని తెలిపారు. ప్రాథమిక విద్య నుంచి ఉన్నత విద్యా వరకు ప్రైవేట్ కార్పొరేట్ విద్యా సంస్థలు ఫీజుల పేరుమీద లక్షల రూపాయలు వసూలు చేస్తుంటే కూడా ఈ ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోలేదని పేర్కొన్నారు. ప్రధానంగా రాష్ట్రంలో సుమారుగా 8 వేల కోట్ల పైన పెండింగ్లో ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్ బకాయిలు ఉన్నాయని ముఖ్యమంత్రి బకాయిలను క్లియర్ చేస్తామని చెప్పిన మాట మరిచారని అన్నారు. ముఖ్యంగా గురుకుల విద్యా సంస్థల్లో విద్యార్థుల ఫుడ్ పాయిజన్ సంఘటనలు వరుసగా జరుగుతున్నాయని విద్యార్థులు చనిపోయిన కూడా ప్రభుత్వం పట్టించుకునే పరిస్థితి లేదని తెలిపారు. గురుకులాలు మంత్రులు ఎమ్మెల్యేలు ఇప్పటికీ సందర్శించడం లేదని అన్నారు. గురుకులాలకు అద్దె చెల్లించక పోవడంతో యాజమాన్యాలు విద్యాసంస్థకు తాళం వేసే పరిస్థితి దాపురించిందని పేర్కొన్నారు అదేవిధంగా తెలంగాణ రాష్ట్రానికి ఉన్నత విద్య కేంద్రాలైన కాకతీయ యూనివర్సిటీ అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకోవాలని డిమాండ్ చేశారు. విశ్వ విద్యాలయాలలో ఖాళీగా ఉన్న టీచింగ్ నాన్ టీచింగ్ పోస్టులను భర్తీ చేయాలని , ప్రభుత్వ విద్యా రంగాన్ని పరిరక్షించే దిశగా ప్రభుత్వం రాష్ట్రంలో ఉన్నటువంటి మేధావులు, విద్యావంతులు, విద్యార్థులు విద్యార్థి సంఘాల తో చర్చించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు స్టాలిన్, మంద శ్రీకాంత్ ,ఉపాధ్యక్షులు బొచ్చు కళ్యాణ్, పరిమళ, అనూష, జస్వంత్, జిల్లా కమిటీ సభ్యులు బొచ్చు ఈశ్వర్ ,బొజ్జ హేమంత్ , ఎండి ఇస్మాయిల్, సిద్ధార్థ, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# సమగ్ర సర్వే, ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి





ధర్మసాగర్ నవంబర్ 9 (మేజర్ న్యూస్)బీహనుమకొండ జిల్లా ధర్మసాగర్, మండలంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలు, సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను జిల్లా అదనపు కలెక్టర్ ఎ. వెంకట్ రెడ్డి శనివారం పరిశీలించారు. ధర్మసాగర్ మండల కేంద్రంలో, ముప్పారం, సాయి పేట, వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను అదనపు కలెక్టర్ పరిశీలించి కొనుగోలు ప్రక్రియకు సంబంధించినవివరాలను నిర్వాహకులను అడిగి తెలుసు కున్నారు. ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలు ప్రక్రియ చేపట్టాలన్నారు. ధర్మసాగర్ మండల కేంద్రంలో సామాజిక ఆర్థిక విద్య ఉపాధి రాజకీయ కుల సర్వే( సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే )ను అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి పరిశీలించారు. సర్వేకు సంబంధించిన వివరాలను ఎన్యుమ రేటర్లను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో అనిల్ కుమార్, డిప్యూటీ తహసిల్దార్లు నాగేంద్ర ప్రసాద్ రమేష్, డిపిఎం ప్రకాష్, ఏపీఎంఅనిత ఇతర అధికారులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ నాయకుల కల్లబొల్లి మాటలు నమ్మి రైతులు మోసపోవద్దు

### రైతు పండించిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది

### అన్నదాతలకు అండగా రాష్ట్ర ప్రభుత్వం

### ఎన్ని క్వింటాలు సన్న వడ్లు పండించినా క్వింటాలుకు రూ. 500బోనస్ ఇస్తాం

### రైతును రాజు చేయడమే లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి కృషి

### కిసాన్ కాంగ్రెస్ వరంగల్ జిల్లా అధ్యక్షులు బొంపల్లి దేవేందర్ రావు





వర్దన్నపేట.నవంబర్09(మేజర్ న్యూస్ సూర్య)అన్నదాతలకు అన్ని విధాలుగా రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందని,బీఆర్ఎస్ నాయకుల కల్లబొల్లి మాటలు నమ్మి రైతులు మోసపోవద్దని,రైతులు పండించిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని కిసాన్ కాంగ్రెస్ వరంగల్ జిల్లా అధ్యక్షులు బొంపెల్లి దేవేందర్ రావు భరోసా ఇచ్చారు.వర్ధన్నపేట మండలంలోని దమ్మన్నపేట గ్రామంలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ఆదేశాల మేరకు మండల అధ్యక్షులు ఎద్దు సత్యనారాయణతో కలిసి కిసాన్ కాంగ్రెస్ వరంగల్ జిల్లా అధ్యక్షులు బొంపల్లి దేవేందర్ రావు సందర్శించారు.ఈ సందర్భంగా బొంపల్లి దేవేందర్ రావు మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో రైతన్నలు రాస్తారోకోలు,ధర్నాలు చేసినా పట్టించుకోని నాయకులు నేడు ప్రజా ప్రభుత్వంలో రైతులు పండించిన పంటకు మద్దతు ధరతోపాటు సన్నవడ్లకు ఎలాంటి షరతులు లేకుండా క్వింటాకు 500 బోనస్ అందిస్తుంటే ఓర్వలేక సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై విమర్శలు చేయడం సిగ్గుచేటన్నారు.రైతులు పండించిన ధాన్యాన్ని రైస్ మిల్లర్లు కొనుగోలు చేయకపోయినా రాష్ట్ర ప్రభుత్వమే రైతులు పండించిన ప్రతి గింజను కొనుగోలు చేస్తుందని,రైతులకు భరోసా కల్పిస్తున్న ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అని అన్నారు.ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తూ ప్రజా రంజక పాలన కొనసాగిస్తున్న రేవంత్ సర్కారుపై బీఆర్ఎస్ నాయకులు బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. ఇప్పటికైనా బీఆర్ఎస్ నాయకులు నీతిమాలిన రాజకీయాలు చేయడం మానుకోవాలని హితువు పలికారు.దేశంలో ఏ రాష్ట్రం చేయని విధంగా రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేసిన ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వమని గుర్తు చేశారు. రైతును రాజు చేయడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులు,సీనియర్ నాయకులు,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో పాల్గొని తగు సూచనలు చేసిన మున్సిపల్ చైర్ పర్సన్ అంగోతు అరుణ మున్సిపల్ ,కమీషనర్ ఇ. సుధీర్ కుమార్







వర్దన్నపేట.నవంబర్,09(మేజర్ న్యూస్ సూర్య):వర్ధన్నపేట మున్సిపల్ పరిధిలో 1 నుండి 12 వార్డులలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో భాగంగా మునిసిపల్ పరిధిలో ఉన్న వార్డులో (24)ఎన్యుమరేషన్ బ్లాక్ లను ఏర్పాటు చేసి (24) మంది (టీచర్లు %ఢ% మున్సిపల్ అధికారులు) ఎన్యుమరేటర్లకు నియమించడం జరిగింది. వారికి సహాయకులుగా మున్సిపల్ సిబ్బంది కేటాయించడం జరిగింది. ఇట్టి (1) ఎన్యుమరేటర్ 150 కుటుంబాలకు ఒక్కరిని నియమించుకోన్నారు. (10) మంది ఎన్యుమరేటర్లకు (1) సూపర్ వైజర్ లో (24) మంది ఎన్యుమరేటర్లకు (3) సూపర్ వైజర్లను కేటాయిస్తూ వారికి ట్రెనింగ్ ఇచ్చి 6,7,8 తేదీలలో ఇంటింటికి తిరుగుతూ ఇంటింటికి స్టికరింగ్ వేసి 3712 కుటుంబాలను గుర్తించడం జరిగింది. గుర్తించిన కుటుంబాలలో వెళ్లి రోజుకు 10 కుటుంబాల వివరాలు సేకరిస్తు సర్వే చేస్తున్నారు